SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక
రేట్లు
దినపత్రికవిడిప్రతి—15పై. ఆదివారపుప్రతి 18పై
(ఆదివారం సంచికతోసహా) పోస్టుద్వారా
రూ.పై. రూ.పై.
సంవత్సరం — 63—00 | 3 నెలలు — 15—75
6 నెలలు 31—50 | నెలకు — 5—25
మేనేజరు, ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ప్రముఖ మాస పత్రిక
భారతి
చదువుండి

ఉదయం *** విజయవాడ మంగళవారం 15—6—1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 75 6 పుటలు 15 పైసలు

303722

సిబ్బంది కరువుభత్యం పెంపుపై ఆర్థిక మంత్రిచే త్వరలో చర్చలు

తొలగించబడ్డ స్థానిక సంస్థల ఉద్యోగులకు కూడా తిరిగి ఉద్యోగాలు: రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం

ఉద్యోగుల బకాయిల్లో కొన్నిటి వసూలు వాయిదా



"తెలుగులో వైద్యుడు కొండలరావు అనైనా రాయండి, లేదా ఇంగ్లీషులో డాక్టర్ 'మాంటెస్సోరీ కేస్' అనైనా ఉండాలి."

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 14: ప్రభుత్వోద్యోగుల కరవుభత్యం పెంపుదల దలైన కోర్కెల విషయంలో ఆర్థిక మంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి ఉద్యోగుల ప్రతినిధులతో త్వరలో చర్చలు జరపగలరని, నేడిక్కడ తెలియవచ్చింది.

రాష్ట్ర మంత్రి వర్గం నేటి ఉదయం సచివాలయంలో సమావేశమై ఉద్యోగుల సమస్యలను పరిశీలించింది. ఈ సమావేశం మూడు గంటలపేపు జరిగింది.

తొలగించబడిన ప్రభుత్వ తాత్కాలిక ఉద్యోగులను తిరిగి ఉద్యోగాలలోకి తీసుకొనాలని చేసిన నిర్ణయాన్ని పురస్కరించుకొని, యితర సంస్థలలో తొలగించబడిన తాత్కాలిక ఉద్యోగులకు కూడా వర్తింప జేయాలని ఉద్యోగుల ప్రతినిధులు చేసిన విజ్ఞప్తికి అంగీకరిస్తూ మంత్రివర్గం తీర్మానించింది. ఈ మేరకు శాఖాధికారులకు వెంటనే ఉత్తర్వులు జారీ చేస్తారు.

జాప్యమూహం పేరుతో ముంచి తక్షణ లీమా క్రీమియంను, ప్రభుత్వ వివాహ గృహాలలో అద్దెకుండేవారి విషయంలో ఇంటి అద్దెను మాత్రమే మినహాయించాలని, మిగిలిన బకాయిలు మినహాయించితే ఉద్యోగులు చాలా యిక్కట్లు గురి కావలసి వుంటుందని ఉద్యోగుల నాయకులు చేసిన అభ్యర్థనను కూడా ఆమోదిస్తూ మంత్రివర్గం తీర్మానించింది. ఇతర బకాయిలు జూలై నెలజీతంలో మినహాయించడం జరుగుతుంది.

—:o:—

కంపెనీలలో కార్మిక ప్రాతినిధ్యం

హిందూస్థాన్ ఉక్కు కంపెనీలో ఇద్దరు డైరెక్టర్ల ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 14: హిందూస్థాన్ ఉక్కు కంపెనీ కార్మికులకు, ఆ కంపెనీ డైరెక్టర్ల బోర్డులో ప్రాతినిధ్యం ఇవ్వబడుతుందని ఉక్కు—గనుల శాఖ మంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం నేడు పార్లమెంటుకు తెలియజేశారు.

పార్లమెంటు ఉభయ సభలలోను మంత్రి శ్రీ కుమారమంగళం ఈ విషయం ప్రకటిస్తూ వేతనాల సమాలోచనలు సంయుక్త సంఘంలోని ఇద్దరు రిజిస్టర్డ్ యూనియన్‌ల ప్రతినిధులను కంపెనీ డైరెక్టర్ల బోర్డులో ప్రతిపాదించడం జరుగుతుందని ప్రకటించారు.

ప్రమంచంలోని 25 అతి పెద్ద కంపెనీలలో ఒకటయిన హిందూస్థాన్ ఉక్కు కంపెనీ, భారత దేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డులో కార్మికులకు ప్రాతినిధ్యమిస్తున్న తొలి ప్రభుత్వరంగం ప్రాజెక్టు అవుతుంది.

కార్మికులకు మేనేజిమెంటుకు మధ్య సంబంధాలను మెరుగుపరచడానికిగాను ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందన్నారు.

పంజాబ్ అసెంబ్లీ రద్దుకు శనివారంనాడే విజ్ఞప్తి

బాదల్ వివరణ

చండీఘర్, జూన్ 14: పంజాబ్ శాసన సభను రద్దు చేయవలసిందని విన్న విధి పూర్వకంగా సిఫార్సు చేయడానికి ముందు శనివారం నాడు తాను గవర్నర్‌ను శాసనసభ రద్దు చేయవలసిందని ముఖ్యంగా కోరామని పంజాబ్ అపద్ధర్మ ముఖ్యమంత్రి శ్రీ బాదల్ నేడిక్కడ చెప్పారు.

పత్రికా సమావేశాలు జరిపి ప్రశ్నించినప్పటికీ, తాము విన్న విధి పూర్వకంగా ఎప్పుడు కోరింది చెప్పడానికి ఆయన నిరాకరించారు.

శాసనసభ రద్దుకు తాము సిఫార్సు చేసినప్పుడు శాసనసభలో తమకు మెజారిటీ వున్నదనీ ఆయన చెప్పారు.

పెప్సీ అంశాలపై నిర్మాణ చేసిన శ్రీ గుర్నాంసింగ్ ప్రభృతులను తిరిగి అకాలీదల్‌లో తీర్చుకునే ప్రశ్న లేదని, ఆయన ఒక ప్రశ్నకు జవాబుగా తెలిపారు. పార్టీ ఫిరాయింపులు వారికొక వ్యాపకం అయిపోయాయని ఆయన పేర్కొన్నారు.

—:o:—

జిల్లా కలెక్టర్ల సమావేశాలు

హైదరాబాద్, జూన్ 14: ఆంధ్ర ప్రదేశ్‌లోని 21 జిల్లాల కలెక్టర్ల సమావేశం జూలై తొమ్మిది, పది తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది.

తమ తమ జిల్లాలలోని పరిస్థితులను కలెక్టర్లు సమీక్షించగలరని తెలుస్తున్నది.



పంజాబ్ గవర్నరు చర్య రాజ్యాంగ విరుద్ధమని పార్లమెంటులో విమర్శ

ఆయనను బర్తరఫ్ చేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 14: రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి విరుదంగా, పంజాబ్ శాసన సభను రద్దు చేసేందుకు రాష్ట్ర గవర్నర్‌ను బర్తరఫ్ చేయాలని నేడు రాజ్యసభలో సభ్యులు కోరారు. కాగా చండీఘర్ నుంచి యిప్పుడే అందిన నివేదికను ప్రభుత్వం యింకా పరిశీలించలేదని లోక్‌సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పిన మీదట సభాపతి ఈ అంశాన్ని వర్జ్యమని ప్రకటించారు.

పంజాబ్ శాసనసభ సమావేశం కావస్తున్న తరణంలో త్వరత్వరగా సంభవించిన పరిణామాలను గురించి లోక్‌సభలో కొత్త కాంగ్రెసు సభ్యులు శ్రీ దర్బారాసింగ్ ప్రభృతులు, రాజ్యసభలో శ్రీయుతులు ఆర్. ఎస్. పంజాబీ, చంద్రశేఖర్ ప్రస్తావించారు.

రాష్ట్ర గవర్నర్ చర్యలో అవుచిత్యం పై చర్చను దిగడానికి నిరాకరించి రాజ్యసభలో దేశియాంగ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ ఈ వివాదంలో తలదూర్చకుండా తప్పించుకున్నారు.

శ్రీ పంత్ అభిప్రాయాలతో రాజ్యసభ ఉపాధ్యక్షుడు శ్రీ బి. డి. జోబర్గ్‌డే ఏకీభవిస్తూ, గవర్నర్ ప్రవర్తనపై అభిప్రాయాలు వ్యక్తం చేయదగ్గని సభ్యులను అడ్డుకొన్నారు. పంజాబ్‌లో పరిణామాలను గురించి చర్చించదగిన తరుణం యింకా రాలేదని తాము అభిప్రాయ పడుతున్నామని ఆయన జవాబిచ్చారు.

లోక్‌సభలో శ్రీ దర్బారాసింగ్ ప్రభృతులు, సభా కార్యక్రమాల నిబంధనల్లోని 377వ నిబంధన క్రింద ఈ సమస్యను ప్రస్తావించనున్నట్లు సభాపతికి తెలియ జేశారు.

అయితే, పంజాబ్ పరిణామాలను గురించి జరిగే ప్రస్తావనల్లో ప్రతిపక్షాలు పాల్గొనకుండా చేసేందుకే 377వ నిబంధన క్రింద ఈ సమస్య ప్రస్తావనకు ప్రయత్నం జరుగుతున్నదంటూ, ప్రతిపక్ష సభ్యులు, ముఖ్యంగా జనసంఘ్‌పక్ష నాయకుడు శ్రీ వాజపాయ్ ఆక్షేపించారు.

377వ నిబంధన క్రింద ఈ సమస్యను ప్రస్తావించడానికి సభాపతి శ్రీ ధిల్లాన్ అంగీకరించి, నేటి సభాకార్యక్రమంలో ఈ అంశాన్ని చేర్చిన తర్వాత శ్రీ వాజపేయీ తమ అభ్యంతరం వ్యక్తం చేశారు.

శ్రీ ఇరా సెజియన్ (డి. ఎం. కె) ప్రభృతి ప్రతిపక్ష సభ్యులు పంజాబ్ పరిణామాలపై పూర్తి చర్చ జరగాలని కోరగా ప్రధాని జోక్యం చేసుకుని, గవర్నర్ నివేదిక యిప్పుడే అందిందని, ప్రభుత్వం దానినింకా పరిశీలించవలసి ఉన్నదని అన్నారు.

పంజాబ్ అసెంబ్లీ "సమావేశానికై" సభ్యుల రాక

చండీఘర్, జూన్ 14: రద్దయిపోయిన పంజాబ్ విధాన సభకు చెందిన పలువురు సభ్యులు, సభ రద్దయి పోయినట్టు తమకు తెలియదని వాదిస్తూ సభ సమావేశానికి హాజరు కావడానికి నేడు విధానసభకు వచ్చారు.

కొత్త కాంగ్రెస్ సభ్యులు, కొత్తగా ఏర్పడిన సంయుక్త శాసనసభలో సభ్యులు చేసే మంత్రివర్గానికి విధాన భవన్‌కు వెళ్లి తమను సమావేశానికి హాజరు కావడానికి నమ్మబలుకుతూ సభాపతి చెప్పారు. తమకు సభను రద్దు చేస్తున్నట్టు గవర్నర్‌నుంచి తమకు ఎలాంటి సమాచారం రాలేదని వారు అన్నారు.

శాసనసభ రద్దయినట్టు తమకు కూడా నోటీసు ప్రతి అందకపోయినప్పటికీ సభను రద్దుచేసినట్టు గవర్నర్‌నుంచి తమకు లేఖ వచ్చిందని సభాపతి శ్రీ ఠాగ్రారాసింగ్ చెప్పినట్టు కొత్త కాంగ్రెస్ శాసనసభా సభ్యుడు ఉదయభాను సింగ్ తెలిపారు. తాము సమస్యను విస్మరించలేదని ఆయన చెప్పారు.

సభ్యులు ఆ తర్వాత గవర్నర్ బర్తరఫ్ కోరుతూ లాబీలో వినాదాలు చేశారు. ఆ సమయం లో అక్కడ శ్రీ గుర్నాంసింగ్‌కూడా వున్నారు.

పంజాబ్ విధానసభ బడ్జెట్ సమావేశం నేటి మధ్యాహ్నం ప్రారంభం కావలసి వుంది.

అధికారాన్ని మించి పావటే చర్య

రాష్ట్రపతికి, ప్రధానికి మేజర్ హరేందర్‌సింగ్ ఫిర్యాదు

చండీఘర్, జూన్ 14: పంజాబ్ శాసన సభను నిస్సత్తువ రద్దు చేసి, రాజ్యాంగరీత్యా తమకు గల అధికారాల పరిమితులను దాటి వ్యవహరించిన రాష్ట్ర గవర్నర్ డాక్టర్ డి. సి. పావటే తక్షణమే అధికారం నుంచి తొలగించవలసిందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి పంజాబ్ కొత్త కాంగ్రెస్ కోరింది.

గవర్నర్ డాక్టర్ డి. సి. పావటే చర్య ప్రజాస్వామ్య విరుద్ధమని రాజ్యాంగ అక్రమమని, దురుద్దేశ్య పూరితమని అవాంఛనీయమని శ్రీ గిరికి నేడు లేఖలో శాసనసభా కొత్త కాంగ్రెస్ నాయకుడుమేజర్‌హరీందర్‌సింగ్ పేర్కొన్నారు.

శాసన సభలో మెజారిటీ ముఖ్యమంత్రి పదవికి గవర్నర్ అపాధారణమైన ప్రదర్శించారని ఆయన తెలిపారు.

మేజర్ హరీందర్‌సింగ్ ప్రధానికి కూడా యిదే విధమైన లేఖ వ్రాశారు.

కేంద్రం ఋణపత్రాలు

375 కోట్లకు మూడురకాలవి జారీ

న్యూఢిల్లీ, జూన్ 14: భారత ప్రభుత్వం మార్కెట్‌లో మొత్తం రు 375కోట్లు అప్పు చేయడానికి మూడు రకాల ఋణపత్రాలను జారీ చేస్తున్నట్లు నేడు ప్రకటించింది. ఇవి వరసగా ఏడు, పదిహేను, ముప్పయి సంవత్సరాలలో చెల్లింపులకు వస్తాయి. ఇలా అప్పు చేసిన మొత్తంలో రు 332 కోట్లు 10 లక్షలు పాత ఋణ పత్రాల చెల్లింపులకు వినియోగిస్తారు.

ఇప్పుడు జారీచేసిన కొత్త ఋణపత్రాలలో 1978లో 4.75 శాతం వడ్డీతో చెల్లింపు జరిగే దానిని నూటికి నూరు రూపాయలు కిమ్మతుకు విక్రయిస్తారు. 1978 జూలై 1న సమాన విలువ చెల్లిస్తారు. 1986లో 5.25 శాతం వడ్డీతో చెల్లించే దానిని, 2001లో 5.75 శాతం వడ్డీతో చెల్లించే దానినికూడా సమాన విలువకు విక్రయిస్తారు.

ఈ ఋణపత్రాలను నగదుతోను, చెక్కులతోను, 1971లో చెల్లింపు పొందవలసిన (4.50శాతం వడ్డీతో) ఋణ పత్రాలతోను పెట్టుబడిదారులు కొనవచ్చును.

1971—72 కేంద్ర బడ్జెట్‌లో మార్కెట్‌లో మొత్తం రు 500 కోట్లు ఋణం చేయాలని ప్రతిపాదన జరిగింది. ఇందులో 1971 జూలై చెల్లించవలసిన పాత అప్పు పోగా రు 168 కోట్లు మాత్రమే నికరంగా ప్రభుత్వానికి మిగులుతుంది.

బారత్ పట్ల చైనా శత్రుత్వం మారలేదు

తూర్పున పెకింగ్ సేనల సమీకరణ ప్రభుత్వానికి తెలుసునని లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 14: భారత్ పట్ల చైనా యిప్పటికీ శత్రువైఖరినే అవలంబిస్తున్నదని, విద్యా వ్యవహారాల ఉపమంత్రి శ్రీ నరేంద్రపాల్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

తూర్పు రంగంలో చైనా సేనల కేంద్రీకరణను భారత ప్రభుత్వం బాగా గుర్తించి వున్నదని ఆయన అన్నారు. మన రక్షణ శాఖ ఏలాంటి ఆపాంతరాన్నయినా ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నదని ఆయన తెలిపారు.

శ్రీయుతులు ఎ. బి. వాజపాయ్, ఎస్. ఎం. జెయ్‌పీ ప్రశ్నలకు జవాబుగా ఆయన పై విషయాలు చెప్పారు. భారత్ పట్ల చైనా వైఖరి మారిందన్న వార్తలు నిజమేనా అని శ్రీ వాజపాయ్ ప్రశ్నించారు.

బంగ్లాదేశ్ స్వాతంత్ర్య యోధులకు, శరణార్థులకు సమస్యను ఎదుర్కొనడంలో భారత దేశానికి సహాయ పడేవారులు ఇంగ్లాండ్‌లోని పాకిస్తాన్ సేనలకు ఆధునిక ఆయుధాలు సమకూరుస్తూ, మార్పు పరిణామాల్లో సేనలను చైనా కేంద్రీకరిస్తున్న మాట నిజమేనా అనీ, నిజమే అయితే ఈ సమాలను ఎదుర్కొనడానికి భారత్ సిద్ధంగా ఉన్నదా అని శ్రీ జెనర్జీ అడిగారు.

పెకింగ్‌లో మావోసేతుంగ్ భారత దౌత్య వ్యవహార్త యుధాలపంగా కలుసుకున్న తర్వాత ఉభయదేశాల సంబంధాలలో మార్పు వస్తుందని భావించబడిందని, శ్రీ సింగ్ అన్నారు. ఈ సమావేశం తర్వాత పెకింగ్ పరిణామాలు పంకలించివనని, కాని భారత్ పట్ల చైనా వైఖరిలో ఎలాంటి మార్పులేదని, ఆయన తెలిపారు.

తూర్పుబెంగాల్‌పై పశ్చిమ పాకిస్తాన్ పాశవికంగా జరిపిన దాడి కాలంలో భారత్ పట్ల చైనా వైఖరి శత్రుత్వంతోనే కూడి వున్నదని, ఆయన అన్నారు.

చైనా మిత్ర వైఖరి పట్ల భారత్ నిరాశను తెలిపిందా అనీ, ఇతర దేశాల ప్రధానులు, దేశాధినేతలకు ప్రధాని పంపిన లేఖ చైనాకు కూడా పంపబడిందా అని ప్రశ్నించగా, చైనాకు లేఖ పంపబడలేదని, కాని బంగ్లాదేశ్‌లో పరిణామాలనట్ల భారత్ వైఖరిని పెకింగ్‌కు చెరుగారు, భారత్‌లోని చైనా దౌత్య వ్యవహర్త ద్వారాను కూడా తెలియజేయడం జరిగిందని శ్రీ సింగ్ జవాబిచ్చారు.

జనరల్ యాహ్యాఖాన్ నాయకత్వాన్నగల సైనిక ప్రభుత్వాన్ని పెకింగ్ సమర్థిస్తున్నదని ఆయన ధృవీకరించారు.

రష్యాకే 50 వేల టన్నుల బియ్యం

బంగ్లా శరణార్థులకు సహాయం

న్యూఢిల్లీ, జూన్ 14: 50 వేల టన్నుల బియ్యంతో 'రెవాడా' అనే సోవియట్ నౌక రష్యా తూర్పు సరిహద్దులో గల వాడివాస్టాక్ రేవు మీదుగా మేరు బయలుదేరి మంగళవారం బయల్దేరిందని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ నిల్వలు బంగ్లా శరణార్థుల శిబిరాలకు పంపిస్తారు.

పది లక్షల రూపాయల విలువ గల కూరగాయలు, పండ్లు, చక్కెర అదితర వస్తువులను సోవియట్ రెడ్‌క్రాస్ సంస్థ పంపుతుంది.

సోషలిజం సాధనకు అనువైన బడ్జెట్

రాజ్యసభలో చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి వై. బి. చవాన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 14: ఈ ఏడాది బడ్జెట్ పన్ల రూపంలో నూటికి నూరు పాళ్లు సోషలిజం సమస్తందని తాము చెబుతోనటం లేదని, కాని దేశంలో సోషలిస్టు కార్యక్రమాల అమలు దిశగా యిది ఇచ్చితమైన, లక్ష్య శుద్ధి గల చర్య అని తాము గట్టిగా చెప్పగలమని, ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

బడ్జెట్‌పై ఏడు గంటల పాటు సభలో జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా అన్నారు. ఇది సోషలిస్టు వ్యతిరేక బడ్జెట్ అని సంస్థా కాంగ్రెస్ సభ్యుడు శ్రీ జాబూభాయ్ పటేల్ అనగా యిది అత్యంత సోషలిస్టు బడ్జెట్టే నని తాము నిర్ధారించుకుంటున్నామని శ్రీ చవాన్ పేర్కొన్నారు.

నేడు ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు సర్వ విధాల కృషి జరగాలన్న దృక్పథంతో తాము బడ్జెట్ తయారు చేశామని శ్రీ చవాన్ అన్నారు. పేదల పై సాధ్యమైనంత తక్కువ భారం పడేలా చూసేందుకు ఈ బడ్జెట్ సర్దుబాటు జాగ్రత్త తీసుకోవడం జరుగుతుందని అనేదధంగా ప్రజల సంపద పెరుగుదలను అరికట్టడానికి, ఇచ్చితమైన చర్యలు గైకొనడం జరిగిందని ఆయన వివరించారు.

వ్యక్తిగత సంపద పెరుగుదలను అరికట్టే చర్యలు రాయన్న పేద తరగతులలో పెట్టుబడి దారు వర్గం పాలిట నిరాశ పొడుగుమందికి పర్యవసించగలదని ఆయన హెచ్చరించారు.

తమ ప్రతిపాదనలు సామాన్య మానవునికి ఆమోదమైనవి భారం కాగలవన్న ఆరోపణను ఆయన నిరాకరించారు. పరోక్ష పన్నుల విధింపు ఆర్థిక వ్యవస్థ పూర్వపు స్థాయిలోనే వుండడానికి అంగీకరించాలని ఆయన తెలిపారు.

పారిశ్రామిక, ప్రత్తి వస్త్రాలపై పన్నుల విధింపులేదని ముతక వస్త్రాలపై విధించిన పన్నును తగ్గించాలని ఆయన పేర్కొన్నారు.

ముతక వస్త్రాల మిల్లులలో ఉత్పత్తి దారులు గారడీ చేయకుండా తాము చూస్తామని ఆయన హామీ యిచ్చారు.

—:o:—

నిజామాబాద్ అధ్యక్షతి మాజీ సూపరింటెండెంట్ బర్తరఫ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 14: నిజామాబాద్ ప్రభుత్వ హాస్టల్స్ అధ్యక్షతి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ పి. సుధాకర్ రెడ్డిని అనితి అంశాలపై తొలగించి ప్రభుత్వం బర్తరఫ్ చేసింది.

ఈ శాఖలో రాష్ట్ర అవినీతి నిరోధక విభాగం వారు దర్యాప్తు జరిపారు. ఈ అధికారిపై ప్రాథమిక విచారణ జరిపి తగు చర్య తీసుకుంటారని ఆయన తెలిపారు.

ఢిల్లీలో 1000 మందికి పైగా జనసంఘ్ వలంటీర్లు అరెస్టు

బడ్జెట్‌లో కొత్త పన్నులకు నిరసనగా పార్లమెంటు భవనం ముందు ప్రదర్శన

న్యూఢిల్లీ, జూన్ 14: దాదాపు వెయ్యి మంది జనసంఘ్ కార్యకర్తలు అందులో ఏడు గురు పార్లమెంటు సభ్యులు, 24 మంది ఢిల్లీ కార్పొరేషన్ సభ్యులు, కొత్త బడ్జెట్టు పన్నుల ప్రతిపాదనల వల్ల ధరల పెరుగుదలకు నిరసనగా పార్లమెంటు భవనం ముందు ప్రదర్శనలు జరిపి అరెస్టు అయ్యారు.

జనసంఘం కార్యకర్తలు పల్లవి బ్యాన్లీలు ధరించి ఇందిరాగాంధి వ్యతిరేక నినాదాలు చేస్తూ జట్టులు జట్టులుగా వచ్చారు. వారందరిని పోలీసులు తమ కస్టడీలోకి తీసుకొని వ్యానులలోనికి, లేదా బస్సులలోని సెంట్రల్ జైలుకు తీసుకు వెళ్లారు. ఇలా అరెస్టు అయిన వారిలో పెక్కు మంది మహిళలు, బాలికలు కూడా వున్నారు.

పార్లమెంటు భవనం ముందు ఈ ప్రదర్శనలను నిరోధించడానికి గట్టి పోలీసు బందోబస్తు జరిగింది. ముగ్గురు ముగ్గురు చొప్పున పోలీసులు వరసలలో అడ్డు నిలబడి నిరిపారు. నీరు నొక్కుకుని పార్లమెంటు భవనంలో ప్రవేశించడానికి జనసంఘ కార్యకర్తలు చేసిన ప్రయత్నాలన్నీ నిష్ఫలమయ్యాయి.

పార్లమెంటు భవనం ప్రవేశ ద్వారాలన్నింటి వద్ద ఆశ్విక పోలీసులను, ఉక్కు శిరస్త్రాణాలు ధరించిన పోలీసులను కవాలా పెట్టడంతో ఒక్క ప్రదర్శకుడు కూడా పార్లమెంటు భవనంలో ప్రవేశించడానికి వీలు లేకపోయింది.

ఈ ప్రదర్శనలు ప్రారంభంకావడానికి ముందు జనసంఘ కార్యకర్తలు ఎడ్లబండ్లు, పార్లమెంటు భవనానికి కొన్ని వందల గజాల దూరంలో పుష్ప బోట్లక్లబ్‌లో సమావేశమై పన్నుల పెరుగుదల నిరసన సభ జరిపారు.

బడ్జెట్టు వ్యతిరేక వారం జనసంఘం వారు దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నారు. ఆ పందర్భంలోనే నేడీ నిరసన ప్రదర్శనలు జరిగాయి. ఢిల్లీ ప్రవేశ జనసంఘ అధ్యక్షుడు ఇవి ఏర్పాటు జరిగాయి.

నేటి ప్రదర్శనలలో అరెస్టు అయిన జనసంఘ పార్లమెంటు సభ్యుల పేర్లు ఇవి.

శ్రీయుతులు డాక్టర్ మహావీర్, శ్రీ ఎల్. కె. అద్వాని, శ్రీమతి శకుంతలా నాయర్, శ్రీకామ్‌సింగ్‌నర్మ, శ్రీ ఎస్. సి. కశ్యప్, శ్రీ జ్ఞానేశ్వరయాదవ్, శ్రీ కె. ఎస్.



లాటరీ టిక్కెట్లు

తమిళనాడు 10 టిక్కెట్లు రిజిస్టరులో రు. 11—50. సండికేట్ 25 గురు 50 షేర్లు రు. 3. Sri Vinayaka Agency, 204, Kittappa Vattaram, Tanjore-1

సెంట్రల్ పి.డబ్ల్యు.డి. మద్రాసు

పబ్లిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్) సెంట్రల్ పి.డబ్ల్యు.డి., బ్లాకు నెం. I, 1వ అంతస్తు, "శాస్త్రి భవన్", 35, వాడన రోడ్, నుంగంబాక్కం, మద్రాసు—6 వారు, ఆంధ్రప్రదేశ్, తిరుపతి (రేణిగుంట జమీనాం) వద్ద వేంకటేశ్వర నిర్మాణమునకు సంబంధించి, బాక్సీ (బ్రాక్ ఫీడర్ మరియు బాక్సీ (బ్రాక్ పనుల అర్హతగల కల్గిన్న నిర్మాణం పనికి సెంటర్లు అదేరోజు 19—6—71 తేదీన 3 గంటల వరకు పాటించి యున్నారు.

ఎస్టిమేటు విలువ రు. 2,60,094/—
సెక్యూరిటీ పైకము రు. 6502/—
టెండర్లు అదేదినం సా. 3—30 గంటలకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (నార్త్) సెంట్రల్ పి.డబ్ల్యు.డి. మద్రాసు—6 వారి ఆఫీసులో తెరవబడును.

ఇతర వివరములు యోగ్యతగల ఉండగలవు.

టెండరు ఫారముల వెల రు. 15/— + 3% సేల్స్‌టాక్స్ (తిరిగి మరాదు) చెల్లించి, తేది 17—6—71 సా. 5 గంటల వరకు ఆ ఆఫీసునుండి పొందవచ్చును. టెండరు ఫారములు తగిన అర్హతకి చెందిన సి.పి.డబ్ల్యు.డి. కాంట్రాక్టర్లు, కాని వారికి కూడ జారీచేయబడును. కాని అట్టివారు తాము కనీసం రెండు లక్షల రూపాయల విలువ గల పని చేసినట్లు, తగిన అధికారుల నుండి అచ్చతనైన రుజువు దాఖలు చేయవలెను.

మైసూరు ప్రభుత్వము

అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ కార్యాలయము, మొబైల్ యూనిట్, బళ్ళారి సర్కిల్, బళ్ళారి.

సంగ్రహ ప్రకటన

నెం. VI—59/71—72: తేది 27.5.71

అభిప్రాయాలు చెందిన 1961 మోడల్ నెం. ఎక్స్ 5 జీప్ MYV 5876 టెండర్—ఆక్షన్ పద్ధతిని, అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, మొబైల్ యూనిట్, బ్రాంచ్ 4 సభ్యవారాయణ పేట, బళ్ళారి, వారి ఆఫీసువద్ద విక్రయించబడునని ప్రజల సౌకర్యార్థం తెలియజేయబడినది.

టెండరు అంగీకారం తేది, కాలము: 6—71, సా. 2 గంటలకు.
తిరిగి 22—6—71 సా. 2 గంటల

[illegible] అత్యధిక పెరిగిన ఫారము [illegible] రు. 5 వంతున అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, మొబైల్ యూనిట్, బ్రాంచ్, పై పత్రముండి పొందవచ్చును. ఆఫీసు వారు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, మొబైల్ యూనిట్, బ్రాంచ్ 4 సభ్యవారాయణ పేట, బళ్ళారి, వారి ఆఫీసువద్ద విక్రయించబడునని ప్రజల సౌకర్యార్థం తెలియజేయబడినది.

2. పెంటరు/పాటుకు పూర్వము రు. 200 చెల్లించవలెను. తిరిగి నుండగా పెట్టి యమాణ, పాడు టెండరు/పాటదారు అమ్మకం పూర్తి అయిన వెంటనే అమ్మకం మొత్తంలో 50% మరియు పూర్తి అమ్మకం మొత్తం పూర్తి రూపాయికి 3% వంతున పెట్టుకొన్న రు.ఎం.డి. మినహాయించుకొని చెల్లించవలెను.

3. అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, మొబైల్ యూనిట్, బళ్ళారి వారితో సంప్రతించిన తర్వాత, వనిచేయు దినములలో యేవైనా, పని వేళలలో టీమును తనిఖీ చూచుకొనవచ్చును.

4. ఇతర వివరములకు లేదా ఆఫీసులో, పని దినములలో యేవైనా, పని వేళలలో సంప్రదించవలెను లేక వ్రాయుండి.

(సం) ఎన్ జి. నాయక్,
అసిస్టెంట్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్,
మొబైల్ యూనిట్ బళ్ళారి.

పౌన్నూరు మునిసిపాలిటీ

తెల్లడరు నోటీసు

1971—72 సంవత్సరమునకు పౌన్నూరు మునిసిపాలిటీకి లూ దిగువ ఉదహరించిన పౌన్నగి పన్నులు చేయుటకు సీలువేయబడిన టెండర్లు 2—7—71 తేది సాయంత్రము 4.00 గంటలకు, మునిసిపాలిటీ కార్యనిర్వహణాధికారిచేగాని లేక వారి అధికారముపొందిన వారిచేగాని టెండర్లు తీసివేయబడును. ఆదే రోజు సాయంత్రము హాజరైన టెండరు దార్లు సమక్షమున తెరువబడును. టెండరు షరతులు తదితర వివరములు ఆఫీసు పనివేళయు కాలములో పొందవచ్చును. టెండరు సెట్యూలరుకు రు. 1—02 చొప్పున చెల్లించవలెను.

వరుస నెం.	వివరములు	తెల్పియవలసిన డిపాజిట్టు.
1.	1971—72 సంవత్సరమునకు రద్దుచేయు బండ్లను, సైకిలు సెయిల్ బండికి డ్రైవర్‌లతో సహా ఎద్దులను పన్నులు చేయుట. (క్రొత్త ట్రాక్టరు పన్ను వదలు.)	రు. 50/—
2.	1971—72 సం.నకు కాలపన్ను పబ్లిక్ హాల్లు, సినిమాలకు పన్నులు చేయుట.	200/—
3.	1971—72 సంవత్సరమునకు పబ్లిక్ హాల్స్ వసూలకు కొత్తగా మూసి, పన్నులు నిలిపియు టవలన్ పన్నులు చేయుట.	100/—
4.	1971—72 సంవత్సరమునకు సున్నము పన్నులు చేయుట.	25/—
5.	1971—72సంవత్సరమునకు కావలసిన ఆర్. పి. పి. పైపులు, నెత్తుటుంటేలు వస్త్రాలకు పన్నులు చేయుట.	50/—
6.	1971—72 సంవత్సరమునకు కావలసిన పైనవరి సామాన్య వస్త్రాలు పన్నులు చేయుట.	250/—
7.	1971—72 సంవత్సరమునకు కావలసిన టులక్ట్రిక్ బల్బులు పన్నులు చేయుట.	30/—

వి. వి. కృష్ణయ్య,
కమీషనరు.

విద్యా విషయము

సిండికేట్ బ్యాంకుల క్లర్కుల పరీక్ష— ఆఫీసర్ గ్రేడ్ పోస్టుల పరీక్ష—కనరా బ్యాంకు క్లర్కుల పరీక్ష—(ఎ.బి.సి. ఆఫీసర్ల పరీక్ష)—సెంట్రల్ బ్యాంకు క్లర్కుల పరీక్ష — ఉత్తమమైన పోస్టల్ ట్యూషన్. ప్రాస్పెక్టస్ కాపీ ఒకటికి రు. 2/—వివరాలకు: అలీ ఇండియా కోచింగ్ కాలేజి, 28 ఎ, వికెటిలోడ్, మద్రాసు—34.

కావలెను

లాటరీ టిక్కెట్లు పేరే చేసే నిమిత్త మరియు స్కీము పద్ధతి ప్రకారంగా చేసే నిమిత్తం ట్రావెలింగ్ ఏజంట్లు కావలెను. జీతం నెలకు రు 200లు అదనంగా టి.ఎ. ఇవ్వబడును. కనీస విద్యార్హత ఎస్.ఎస్.ఎల్.సి. పి అనుభవ అర్హతలతో ధరఖాస్తులు పంపుట నెం. 1801 C/o ఆంధ్రపత్రిక, విజయవాడ—3కు 21—6—71తేదీలోగా పంపవలెను.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

డిపార్ట్‌మెంటల్ టెస్ట్స్: మే 1971 సెషన్స్ లో

8 మే 1971 తేది నుండి నిర్వహించబడనున్న అర్హతనంపత్రపు డిపార్టుమెంటల్ పరీక్షలు ఎస్. జి. వారు 12—4—1971 నుండి జరిపిన నివేదిక పమ్మే వలనవాయిదా పడి, ప్రస్తుతము 7 జూలై 1971 నుండి 15 జూలై 1971 వరకు లోగల తేదీలు పరిగిన కేంద్రములలో నిర్వహించబడును. ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతిమరియు హాల్ టికెట్లు వివరములు గల కాల్ లెటర్లు అభ్యర్థులకు త్వరలో తెలియజేయబడును.

(సం) ఎం. సాదుల్లాఖాన్,
సెక్రటరీ.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ వారిచే ముద్రింపబడి, పబ్లిక్ చేయబడిన క్రి.శ. పాట్స్ పుస్తకములు, తేది 12—7—71 నుండి, యూనివర్శిటీ ఆఫీసువద్ద అమ్మబడు నకు లభించును.

1. 1972 సం. నకు ఆంధ్రప్రదేశ్ ఎస్. ఎస్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరయిన హిందీ పాట్యపుస్తకములు.
2. 1972 సం. నకు ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌మీడియట్ పరీ ఎస్. ఎస్. సి. యూనివర్శిటీ పరీక్షలకు హాజరయిన హిందీ పాట్యపుస్తకములు.
3. 1973 సం. నకు ఆంధ్రప్రదేశ్ ఇంటర్‌మీడియట్ పరీ ఎస్. సి. యూనివర్శిటీ పరీక్షలకు హాజరయిన హిందీ పాట్యపుస్తకములు.
4. పార్ట్ I (బి) క్రింద ఎస్. సి. యూనివర్శిటీ మూడు వెంపత్సరముల డిగ్రీ 1973 పరీక్షలకు డిక్టేషన్ పరీక్ష నిర్వహించిన తెలుగు (పద్య మరియు గద్య) పాఠ్యపుస్తకములు.

పాటశాలల మరియు కాలేజీల ప్రధానాధికారులకు, అధ్యాపకులకు—అసోసియేట్ స్థానాలు రిజిస్టరైన పుస్తక విక్రేతలకు పుస్తకములు సప్లయి చేయబడును. పుస్తకముల జాబితా ముందుగా పత్రికలలోనికి ఇవ్వబడును. అధ్యక్షుల సూచనలు మరియు యితర వివరములు క్రింది సంతకమందారునుండి అభ్యర్థనపై పొందవచ్చును. అభ్యర్థనతోపాటు స్టాంపు అడ్రసుగల 35 సైజు స్టాంపు కంటించిన (10 సెం.మీ × 23 సెం.మీ) సైజు కవరు పంపవలెను.

తిరుపతి: 10—6—71
ఎం. కె. రామకృష్ణన్,
రిజిస్ట్రార్.

పేపర్ మార్చు

చందలూరి హరనాథబాబు, క్లర్కు, పోస్టల్ సూపరింటెండెంట్ ఆఫీసు, కృష్ణా డివిజన్, మచిలీపట్టణము మచ్చల హరనాథ బాబుగా పేరుమార్చుకొనుచున్నది.

చందలూరి హరనాథబాబు.
మచిలీపట్టణం, తేది 7—6—71.

పుస్తకములు

భగవంతుని స్వీయ రహస్యము

భగవంతుని ఉనికిని, స్వరూప స్వభావాల్ని, ఆయన అంతర్యాన్ని తెలిసికోవాలని తూ తహ పడుతున్న వేటి మానవునికి కనువిప్పు కలిగించే చిరుపొత్తం.

ఉచిత ప్రతులకు వెంటనే వ్రాయండి. పోస్టుబాక్సు 1588, సికింద్రాబాద్—3.

కావలెను

కొత్త నటీనటులు కావలెను

నిర్మాణంలో వున్న చిత్రంలో నటించుటకు మాతకు నటీనటులు వెంటనే కావలెను. ఉత్సాహవంతులు తమ పేరులు 20 పైసల స్టాంపులు జతపర్చి 25—6—71వ తేదీలోపు దరఖాస్తులు పంపండి.

శ్రీమతి వింటర్ ప్రైజెస్, ముదిగొండవారివీధి, సత్యనారాయణపురం, విజయవాడ—3.

సి పి డబ్ల్యుడి. కోయంబత్తూరు

సవరణ

తేది 10—6—71వ ఈ పత్రికయందు ప్రకటించిన టెండరు నోటీసు నెం. DAVP—635(305)/71 లో ట్రూప్స్ ఫార్మర్ వివరములు 200 కె. వి. ఎ. 22 కె. వి./400 వోల్టు ట్రూప్స్ ఫార్మర్ అనుదానిని 200 కె. వి. ఎ., 11 కె. వి. 400 వోల్టు ట్రూప్స్‌ఫార్మర్ అని సవరించు కొనగలరు. ఇతర వివరములలో మార్పు లేదు.

davp. 635 (356) 71

నరి. సి రామలింగారెడ్డి

కళాశాల ఏలూరు

25—6—71 (అక్రమారం) తిరిగి తెరువబడును.

(1) రెండు సంవత్సరముల ఇంటర్మీడియట్‌కోర్సు (2) మూడేండ్ల డిగ్రీకోర్సు బి. ఎ., బి. యస్‌సి., బి. కాం., (మ్యాథ్స్మేటిక్స్) లోపించబడును.

ముఖ్యమైన కాంబినేషనులు కలవు. దరఖాస్తు ఫారము ప్రాస్పెక్టసులకు వెగటుగానాగాని మనియార్డరు ద్వారాగాని రు 1/— విస్తీ పాలువార్కి చెల్లించి పొందవచ్చును. స్థానిక అడ్రసు వారిని కూడు తగిన స్టాంపులు అంటించి పంపవలెను. ఫలితములు ప్రకటించిన 10 దినములలోపుగా దరఖాస్తు ఫారములు హార్డుగా స్టేటు మెసెంజరుతో పాటు (విస్తీ పాలువారికి పంపవలెను.

ఏమబడిన విద్యార్థులకు, అవసరమైన విద్యార్థులకు కళాశాలలో ప్రత్యేక భోజన సౌకర్యములు.

సీనియర్ ఇంటర్మీడియట్ 2 సం., 3 సం డిగ్రీక్లాసులు విద్యార్థులకు తేదీ: 25—6—71 నుండి పాటములు ప్రారంభ మగును.

(సం.) పి. వి. కృష్ణయ్య,
ప్రిన్సిపాల్.
ఏలూరు, 9—6—71.

సి. పి. డబ్ల్యుడి.

హైదరాబాదు

ఈ క్రింద తెలియజేసిన 1, 2, 3 బయలులను సరఫరా చేయుటకు క్రమంగా 26—6—71, 28—6—71, మరియు 5—7—71 తేదీలలో మ: 3 గంటల వరకు టెండర్లు ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎలక్ట్రికల్, సెంట్రల్ ఎలక్ట్రికల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి., 5—9—186, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ వారు స్వీకరించబడును.

(1) బి ఎస్ స్పెసిఫికేషన్— 1554 (పార్టు I) 1964కు మరియు అటు తర్వాతి సవరణలకు అనుగుణంగా ప్రస్తు 1.1 కె వి 3 కోర్ 90 చ. మి.మీ. అల్యూమినియం కండక్టర్ పి. వి. సి. పై లోయస్ గల సింగిల్ కోర్ అల్యూమినియం స్ట్రిప్ వైర్ / స్టీల్ స్ట్రిప్ స్ట్రిప్ ఆర్మర్ యు. జి. కేబుల్ 800మీటర్లు.

(2) 250మీ. సింగిల్ కోర్ 550వి. ఎస్. పి. విత్ సర్కిల్ 400 ఎం. ఎం. వ్యాసము గల కెడ్డల్ ఫ్రిజ్ సరఫరా. పిటీ ఎత్తుగల 900 ఎం. ఎం మంద 1350 ఎం. ఎం. వరకు అవసరాన్ని బట్టి పెంచుటకు, తగ్గించుటకు సర్దుబాటుగా మరియు అడిజస్టింగ్, మౌంటింగ్‌లతో పాటు కెపాసిటీ స్పెసిఫికేషన్ తప్పనిసరిగా 2కి కెపాసిటీ 53.04 ఎం. ఎం. ఎం.—25మం.

(3) బి ఎస్ స్పెసిఫికేషన్1554(పార్టు I) 1964 కు సవరణలు అటు తర్వాతి సవరణలకుగుణంగా ప్రస్తు 1.1 కె.వి.2కోర్ 10.చ. మి. మీ. అల్యూమినియం కండక్టర్ పి. వి. సి. తెలుపు సింగిల్ సర్క్యులర్ స్ట్రాండెడ్ / స్టీల్ స్ట్రిప్ స్ట్రిప్ ఆర్మర్డ్ యు.జి.కేబుల్—4000మీటర్లు.

బయలులు 1 మరియు 3 అను స్థిరంగా పర్చిన 2వ బయలును హైదరాబాద్ పబ్లిక్ డెపోకి యివ్వవలెను. వివరములు9.6.71 ఇండియన్ ట్రేడ్ జర్నల్ నందు చూడవచ్చును.

DAVP. 635 (328)71

గవర్నర్ చర్య రాజ్యాంగం రీత్యా అనుచితం

పంజాబ్ విధానసభ సభాపతి దర్బారా సింగ్ ప్రకటన: సభ రద్దుపట్ల దిగ్భ్రాంతి : గవర్నర్‌కు లేఖ

చండీగఢ్, జూన్ 14:

విధానసభ రద్దుచేస్తూ గవర్నర్ తీసుకొన్న చర్య అనౌచిత్యంతో కూడుకొన్నదనీ, అంతేకాకుండా దీనివల్ల రాష్ట్రంలోని పార్లమెంటరీ వ్యవస్థల పునాది బాగా జంకిపోయినదనీ పంజాబ్ విధానసభ సభాపతి శ్రీ దర్బారా సింగ్ పేర్కొన్నారు.

శ్రీ దర్బారాసింగ్ నేడు రాష్ట్ర గవర్నరు డాక్టర్ డి. పి. పాలీకు వ్రాసిన లేఖలో శాసనసభ రద్దు పట్ల తమ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సభలో మెజారిటీ సభ్యుల మద్దతును కోల్పోయినటువంటి ముఖ్యమంత్రి ఇచ్చిన సలహా ప్రకారము గవర్నరు వదుచుకోవలసి రావడం నిజంగా బాధాకరమైన విషయమేనని ఆయన అన్నారు.

విధానసభ జూ 24 గంటల కాలంలో సమావేశపరుపుటందని ప్రతి ఒక్కరికీ తెలిసి ఉన్న సమయంలో సభను రద్దు చేయడానికి గల కారణాలు అగోచరమైనవిగా కన్పిస్తున్నాయని అయన తన లేఖలో పేర్కొన్నారు. విధాన సభను రద్దు సరియైనదనే త్యా పార్లమెంటరీ సంప్రదాయాలను ఏ విధంగాను తప్పదనిపించి, కాగా రాష్ట్రంలోని పార్లమెంటరీ సంప్రదాయాలను ఈ కార్య వల్ల పూరంగా జంకిపోయాయనీ, ఇది రాజ్యాంగరీత్యా అపాయిత్యంతో కూడిన చర్య అనీ, రాష్ట్రములో సక్రమంగా ఆలోచించేవారందరినీ ఇది గట్టిగా తెల్పి తీరుతుందనీ అయన తన లేఖలో పేర్కొన్నారు.

పంజాబ్ విధాన సభలోని అకాలీదళ్ శాసనసభ్యులకి చెందిన 17 మంది సభ్యులు, తాము ముఖ్యమంత్రి శ్రీ పి. సి. భిండ్‌లకు మద్దతును ఉపసంహరించుకొంటున్నామని సభలో తమకు ప్రత్యేకంగా స్థానాలను కేటాయించాలని ప్రాధేయపడ్డం గా విన్నవించ కోరారని, సభలో మెజారిటీ కోల్పోయిన ముఖ్యమంత్రి ఇచ్చిన సలహా ప్రకారము గవర్నరు పదవులను వదలవలసి రావడం బాధాకరమైన విషయమని శ్రీ దర్బారా సింగ్ తన లేఖలో తెలిపారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పార్టీ అధికారం నుంచి వైదొలగినప్పుడు రాష్ట్రపతి నేరి ఇతర రాజకీయ పక్షాల నాయకులను పిలిచి తమ ఇష్టానికి పిలిచి ప్రత్యామ్నాయ ప్రభుత్వం స్థాపనకు గల అవకాశాలను పరిశీలించవలసి ఉన్నదని అయన అన్నారు.

ఏ ఒక్క రాజకీయ పక్షం తనకుతానుగా గాని, ఇతర పార్టీలతో కలిసిగాని ప్రభుత్వాన్ని నిర్మాణపరచుటకు స్థితి పక్షపాతి నప్పుడు మాత్రమే అభిప్రాయ ఎన్నికలను రద్దు చేయాలనీ, కాని ప్రస్తుతం అలాంటిదేమీ జరగనందుకు తాను విచారిస్తున్నానని అయన చెప్పారు.

అధికారంనుంచి తప్పుకుంటున్న ముఖ్యమంత్రి పెనారిటీ స్థితిలో ఉన్నట్లయితే ఆయన సలహాను అనుసరించడం గవర్నర్ బాధ్యత కాదని శ్రీ పింగ్ అన్నారు.

హెచ్చరికపై విచారం

న్యూఢిల్లీ, జూన్ 14 : పంజాబ్ శాసనసభను రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ తీసుకున్న చర్య రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా ఉన్నదని కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాలి అన్నారు.

ముఖ్యమంత్రి తాను మరి విశ్వాస్యత పూరగొంటున్నారో లేదో తెలుసుకోకుండానే గవర్నరు ఈ చర్యను తీసుకున్నారని అయన అన్నారు.

పంజాబ్ ఎస్. ఎస. పి. అధ్యక్షుడు శ్రీ జస్టిస్ తాళివాలు కూడా గవర్నర్ చర్య పక్షపాతంతో కూడినదిగా ఉన్నదని నిందించారు.

కృష్ణా జలాల పంపిణీ

న్యూఢిల్లీ, జూన్ 14 : పంజాబ్ గవర్నరు, అసెంబ్లీని రద్దు చేయటం రాజ్యాంగ నియమానికి అనుగుణమైనదని కొత్త కాంగ్రెస్ నాయకుడు శ్రీ విద్యాచరణ్ శుక్ల నేడు ఇక్కడ పేర్కొన్నారు.

అసెంబ్లీలో మెజారిటీ కోల్పోయిన ముఖ్యమంత్రి మిగిలిన సభ్యుల అభిప్రాయాన్ని నిర్ణయించేటందుకే స్థితి పక్షపాతి నప్పుడు మాత్రమే అభిప్రాయ ఎన్నికలను రద్దు చేయాలనీ, కాని ప్రస్తుతం అలాంటిదేమీ జరగనందుకు తాను విచారిస్తున్నానని అయన చెప్పారు.

అధికారంనుంచి తప్పుకుంటున్న ముఖ్యమంత్రి మెజారిటీ స్థితిలో ఉన్నట్లయితే ఆయన సలహాను అనుసరించడం గవర్నర్ బాధ్యత కాదని శ్రీ పింగ్ అన్నారు.

హెచ్చరికపై విచారం

న్యూఢిల్లీ, జూన్ 14 : పంజాబ్‌శాసనసభను రద్దు చేస్తూ రాష్ట్ర గవర్నర్ తీసుకున్న చర్య రాజ్యాంగ నియమాలకు విరుద్ధంగా ఉన్నదని కొత్త కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పాలి అన్నారు.

ముఖ్యమంత్రి తాను, మరి విశ్వాస్యత పార్లమెంటు సభ్యులు ఆయనతో గంటన్నరసేపు సంభాషించాలని అనుకున్నట్లయితే పంజాబ్ వ్యవస్థలో పేర్కొన్నారు.

పాకిస్తానీకు నామం చేసిన వ్యక్తి పేరు పడాలని తాను అనుకోవడం లేదని, యాహ్యాఖాన్ పేర్కొన్నట్లు శ్రీమతి గైట్ తెలిపారు.

దినాజ్‌పూర్ సరిహద్దులో గ్రామాల భస్మీపటలం

పాకిస్తాన్ సైన్యం చర్య

కిషన్‌గంజ్, బీహార్, జూన్ 14: భారతకు బిహారీపూర్‌కు మధ్య 110 కి.మీ. మీటర్ల పొడవునాగల సరిహద్దుకు ఎదిమిది కి.మీ. మీటర్ల పరిధిలో పూర్తి అన్ని గ్రామాలను పాకిస్తాని సైన్యం కాల్చివేసి దగ్ధం చేయడం అరుదు భయపెడుతుందని ఇక్కడకు వార్తలు అందాయి.

దాదాపు 250 గ్రామాలు ఈ చర్యలకులోనైనవుతున్నాయి. ఖుర్బకి పదివేల గృహాలను తగులబెట్టి వేయడం జరిగింది. పాకిస్తాని యులు ఉయూరు చేసిన కాంతివంతమయిన వాయువును ఉపయోగించి ప్రక్కన ఇండ్లను కూడా వారు ధ్వంసం చేస్తున్నారు. గ్రామస్థులను భయపెట్టడానికి కాల్పులుకూడా జరుపుతున్నారు. ముక్తిపొజ గెరిల్లాలు మీటు చేయడానికి ఉపయోగపడతాయేమో వన్న భయంతో మమ్మువటలను నాశనం చేయడం కన్పించింది.

రాష్ట్రపతికి పంజాబ్ గవర్నర్ నివేదిక

ప్రత్యేక దూత ఢిల్లీ పయనం

చండీగఢ్, జూన్ 14: పంజాబ్ శాసన సభను రద్దు చేయడానికి, రాష్ట్రంలో రాష్ట్రపతి పాలను విధించవలసిందిగా సిఫార్సు చేయడానికి దారి తీసిన రాజకీయ పరిణామాలను వివరిస్తూ పంజాబ్ గవర్నర్ డాక్టర్ డి. పి. పాలీ రాష్ట్రపతికి ఒక వివేదిక పంపారు.

ఈ వివేదికను నేటి ఉదయం ప్రత్యేక దూతద్వారా న్యూఢిల్లీ పంపించడం జరిగింది.

ముఖ్యమంత్రి లుధియాన నియోజక వర్గంలో మొత్తం మీద పరిస్థితిని బట్టి గవర్నర్ తన సిఫారసులు చేసినట్లు తెలుస్తున్నది.

తెలంగాణాలో ఇంటర్మీడియెట్ పరీక్ష

హైదరాబాద్, జూన్ 14: తెలంగాణా ప్రాంతంలో జూనియర్ కళాశాలలు నెలకొల్పిన తరువాత మొదటి సారిగా ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్ష జూలై 26 నుండి ప్రారంభం కానున్నది.

మిగతా 4 వ పేజీలో

ట్రాక్టర్ల అమ్మకం ధరపై నివేదిక

రాజ్యసభలో ఉప మంత్రి శ్రీ సిద్ధేశ్వరప్రసాద్ వివరణ

న్యూఢిల్లీ, జూన్ 14 : ట్రాక్టర్ల సరఫరాపై నిర్ణయం తరువాత పెట్రోలియం ధరలు రాబోవునని బాహిష్కృతులుగా పరిగణించిన శాస్త్రజ్ఞుల ఉపమంత్రి శ్రీ సిద్ధేశ్వర్‌ప్రసాద్ నేడు రాజ్యసభలో శ్రీ ఆర్. పి. ఖైతాన్ సమాధానంగా చెప్పారు.

1970 లో సంవత్సరాంతి సమస్యను నిర్ణయించడం జరిగిందన్నారు. ట్రాక్టర్ల అమ్మకం ధర పెంచాలన్న ఉత్పత్తిదారుల అభ్యర్థనపై ఆలా నిర్ణయించడం జరిగింది.

బంగ్లాదేశ్‌లో కటినంగా పాక్ సేనల చర్యలు

యాహ్యాఖాన్ ఒప్పుకోలు

లండన్, జూన్ 14 : పశ్చిమ పాకిస్తాన్ సేనలు తూర్పు పాకిస్తానులో కటినంగా, త్వర త్వరగా చర్యలు కైకొన్నవని పాక్ అధ్యక్షుడు జనరల్ యాహ్యాఖాన్ తనతో సంభాషించినప్పుడు ఆంగీకరించారని బ్రిటిష్ పార్లమెంటులో కన్సర్వేటివ్ సభ్యురాలు శ్రీమతి జార్జిఖైట్ నేడు తెలిపారు.

శుక్రవారంనాటి రాత్రి తాను, మరి ఇద్దరు పార్లమెంట్ సభ్యులు ఆయనతో గంటన్నరసేపు సంభాషించారని అమె కన్సర్వేటివ్ వార్తాపత్రిక టెలిగ్రాఫ్‌కు పంపిన వ్యాసంలో పేర్కొన్నారు.

పాకిస్తానీకు నామం చేసిన వ్యక్తి పేరు పడాలని తాను అనుకోవడం లేదని, యాహ్యాఖాన్ పేర్కొన్నట్లు శ్రీమతి గైట్ తెలిపారు.

కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సచేతకులు

న్యూఢిల్లీ, జూన్ 14: కొత్త కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ప్రధాన సచేతకుగా పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రాజబహదూర్‌ను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు నామినేట్ చేశారు.

లోక్‌సభ ఉపసచేతకులుగా డిప్యూటీ మంత్రులు శ్రీ కేదార్‌నాథ్ సింగ్, శ్రీ శంకరానంద్ నియమితులయ్యారు.

రాజ్యసభలో ఉపప్రధాన సచేతకుగా పార్లమెంటరీ వ్యవహారాల సహాయమంత్రి శ్రీ వోంబోహాత కొనసాగుతారు.

సాంఘిక న్యాయ సాధనకు రాజ్యాంగ సవరణ

కేంద్రమంత్రివర్గం తీవ్రంగా పరిశీలిస్తున్నట్లు రాజ్యసభ మంత్రి గోఖలే వెల్లడి

న్యూఢిల్లీ, జూన్ 14 :

ఆర్థిక, సాంఘిక న్యాయ సాధనకు అవసరమైన కార్యక్రమాలను అమలు పర్చడానికిగా రాజ్యాంగాన్ని సవరణలు చేయడం రించి అత్యవసరపరిస్థితిలో కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిశీలన జరుపుతున్నది.

వ్యాయుశాఖ మంత్రి శ్రీ పి. ఆర్. గోఖలే నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాలకు సమాధానములో ఈ విషయం తెలియజేశారు.

మంత్రివర్గ చర్చలు గోప్యంగా ఉంటాయని చెబుతూ, అయన పై పరిశీలనకు సంబంధించిన వివరాలు వెల్లడించలేదు.

అవసరమైన రాజ్యాంగ సవరణలను భారతు చేయడానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయబడిందా అని శ్రీ కృష్ణకాంత్ అడగ్గా లేదండి అని వ్యాయశాఖ సహాయమంత్రి శ్రీ నిరాజ్‌సింగ్ చౌధురి సమాధానమిచ్చారు.

కాని కృష్ణకాంత్ తిరిగి అదే ప్రశ్న వేయగా ప్రభుత్వం ఆ విధంగా ఆలోచిస్తున్నదని, ఏ అధికరణాలను ఏ విధంగా సవరించాలన్న దానిపై పరిశీలన జరుపుతున్నదని గోఖలే చెప్పారు.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు లోటుపాటులను ప్రభుత్వం పూర్తిగా గుర్తించే ఉన్నదని ఆయన అన్నారు.

గోలక్‌నాథ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వల్ల నిర్వడిన ఇబ్బంది, రాజ్యాంగ సవరణలకు సంబంధించి ఎంతగా పార్లమెంటు శాసనాలు చేసినా పరిష్కృతం కాదని, శ్రీ కె. చంద్రశేఖరన్ (బ. ఎస్. పి.) పేర్కొన్నారు.

ఆస్తి హక్కు రద్దుకు రాజ్యాంగ సవరణ బిల్లు ప్రతిపాదించే ముందు సుప్రీంకోర్టు నిర్ణయానికు సంబంధించిన శాసనం చేయాలని అయన కోరారు.

గోలక్‌నాథ్ కేసువల్ల ఏర్పడిన ఇబ్బంది రాజ్యాంగ సవరణ ద్వారా పరిష్కరించ కాదని ప్రభుత్వానికి తెలియదని శ్రీ గోఖలే అన్నారు. దానిని ఎలా పరిష్కరించాలన్న విషయం పరిశీలనలో ఉన్నదన్నారు.

రాజ్యాంగంలో ఉద్దేశించినదేగా పద్ధతిని అవలంబించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా లేక ప్రత్యేక రాజ్యాంగ నిర్ణయం సభ ఏర్పాటు చేయాలనుకుంటున్నదా అని శ్రీ మల్లిఖార్జునుడు ప్రశ్నించారు.

శ్రీ గోఖలే : పై జవాబే దీనికి వర్తిస్తుంది.

ప్రాథమిక హక్కుల సవరణకు అధికారాల విషయంలో ప్రభుత్వం రాజ్యాంగంలోని 143వ అధికరణాన్ని అనుసరించి, పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టబోయే ముందు కీలకమైన, వివాదగ్రస్తమయిన ఈసమస్యను సుప్రీంకోర్టుకు అభిప్రాయానికి నివేదించవలసిందిగా రాష్ట్రపతికి సలహా ఇస్తుందా అని శ్రీ ఆర్. టి. పార్థసారథి ప్రశ్నించారు.

శ్రీ గోఖలే : ప్రభుత్వం ఆలోచించే ప్రత్యామ్నాయాలలో ఇది ఒకటి.

రాజ్యాంగ సవరణ ప్రతిపాదనలను ప్రభుత్వం ఏ తేదీన ప్రతిపాదిస్తుందో తెలుపవలసినదని శ్రీ చిత్తబసు అడిగారు.

శ్రీ గోఖలే : అచ్చితంగా తేదీని తెల్పడం సాధ్యం కాకపోయినప్పటికీ, ఈ విషయం ఎంత అత్యవసరమైనదో ప్రభుత్వం గుర్తించి, ఆ దృష్టితోనే దాన్ని పరిశీలిస్తున్నది.

చిన్నరాష్ట్రాల ఏర్పాటువల్ల ఎదురయే సమస్యలు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వరంగల్, జూన్ 14 :

చిన్న రాష్ట్రాల ఏర్పాటువలన ఆ రాష్ట్రాల ఆర్థిక పురోగతి కుంటుపడడమే కాకుండా చిన్న రాష్ట్రాలపట్ల కేంద్రం ఎక్కువ శ్రద్ధ వహించకపోవచ్చునని చిన్న యిక్కడ జరిగిన ఒక పెద్ద బహిరంగ సమావేశం. ప్రసంగిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం నినాదం మొదలైన తరగతుల పుర

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ప్రజల తిరుగుబాటు

సైనిక దళాల కాల్పులలో పెక్కుమంది మృతి: గిల్గిత్ ఏజన్సీలో సైనిక శాసనం అమలు

రావల్పిండి, జూన్ 14: పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని గిల్గిత్‌లో తిరుగుబాటు చెలరేగింది. దీన్ని అణచివేయడానికి వారి ప్రభుత్వం దారుణమైన హింసా చర్యలు చేపట్టవలసి వస్తుందని పాకిస్థాన్‌నుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

సైనిక శాసనం గిల్గిత్‌లో ప్రవేశపెట్టబడింది. ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడుతున్న ప్రజలను అణచివేయడానికి పాక్ సైనిక వ్యాయస్థానాలు ఏర్పాటు చేయబడినవి.

గిల్గిత్, హుంజా, నాగర్, ఘనిజాలో ప్రాంతాల ప్రజలను తొలగించడానికి పాక్ సైనిక పాలకులు ఆయుధ సామగ్రులు, పత్రికలు, తదితర నిత్యావసర వస్తువుల సరఫరాలను నిలిపివేశారు.

వందలాది ప్రజలను అరెస్టు చేశారు. అరెస్టయిన నాయకులను తదితరులను విడుదల చేయాలని కోరుతూ ప్రదర్శనలపై ప్రదర్శనలు జరుగగా పంజాబీముస్లిం సైనిక దళాలను గిల్గిత్ ఏజన్సీలోకి పంపారు. ఈ దళాలు ప్రజలపై నిర్దాక్షిణ్యంగా కాల్పులు జరిపాయి.

ఈ కాల్పులలో పెక్కు మంది మరణించారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌కు, రావల్పిండికి చెందిన కొన్ని పత్రికలు ఈ ప్రాంతంలో రాజకీయ అస్థిరతకు చైనా పాత్రం కూడ వున్నదని వ్రాశాయి. ఈ ప్రాంతంలో తిరుగుబాటులను అణచివేయడంలో పాకిస్థాన్‌కు సహాయపడే మిషతో కీలకమైన గిల్గిత్‌లోకి ప్రవేశించాలని చైనా ఎత్తు వేసింది. ఈ ఎత్తికలు పేర్కొన్నాయి.

చైనా, పాకిస్థాన్‌ల మధ్య లోగడ సరిహద్దు వివాదం కుదిరినప్పుడు హుంజాకు ఉత్తర ప్రాంతం చైనాకు అప్పగించడం జరిగింది. ఆ ఉత్తర ప్రాంతంలో చైనా దళాలున్నవి.

గిల్గిత్ ఏజన్సీలోకి తన సైనిక దళాలను పంపడానికి చైనా సిద్ధంగా వున్నట్లు పాక్ పత్రికలు వ్రాశాయి.

ఒక పార్టంటూ చైనా దళాలు గిల్గిత్‌లో ప్రవేశించడానికి అనుమతిస్తే అవి తమ ప్రయోజనాల కోసమే వచ్చి చేస్తాయనీ పత్రికలు హెచ్చరించాయి.

రష్యా పట్ల చైనా శత్రుత్వంతో వున్నందున, గిల్గిత్ ఏజన్సీలో స్థావరం సంపాదించుకోవాలని చైనా ప్రయత్నిస్తున్నదని తెలిపారు.

గిల్గిత్ ఏజన్సీ ప్రాంతాన్ని పాకిస్థాన్ [illegible] ఆక్రమించుకున్న నాటినుంచి దీనికి సీనియర్ సైనికాధికారుల తోడ్పాటు గల రాజకీయ ప్రతినిధి పరిపాలకుడుగా వుంటున్నారు.

పంజాబ్ అసెంబ్లీలో పార్టీల బలాబలాలు

చండీఘర్, జూన్ 14: రద్దయిన పంజాబ్ శాసన సభలో వివిధ పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి:—

అకాలీదల్ స్పీకర్ కాక 58, కాంగ్రెస్—29, సి. పి. ఐ—4, జనసంఘం—7, రిపబ్లికన్—2, ఎస్. ఎస్. పి—2, పి.ఎస్.పి—1, మొత్తం—104.

1967 తర్వాత 4వ మంత్రివర్గం పతనం

1967 పార్టీరహిత ఎన్నికల అనంతరం పంజాబ్‌లో పతనమైన మంత్రివర్గాలలో బారలో మంత్రి వర్గం వాటిగనది.

ఎన్నికల అనంతరం అధికారంలోనికి వచ్చిన శ్రీ గుర్నాంసింగ్ నాయకత్వంలోని యునైటెడ్ ఫ్రంట్‌మంత్రివర్గం 68లో లక్ష్మణ్ సింగ్ గిల్, అకాలీదల్ నుంచి విడిపోవడంలో పతనమైంది. అనంతరం శ్రీ గిల్ కాంగ్రెసు మద్దతుతో మంత్రివర్గం ఏర్పరచారు. 68 ఆఖరులో కాంగ్రెసు మద్దతు ఉపసంహరణ వల్ల ఈ మంత్రివర్గం పతనమైంది.

69 ఫిబ్రవరిలో మధ్యంతర ఎన్నికల అనంతరం అకాలీ, జనసంఘం మిశ్రమ మంత్రి వర్గం ఏర్పడింది. శ్రీ గుర్నాంసింగ్, అకాలీ నాయకుడు సంతోషిసింగ్‌ల మధ్య విభేదాలు కారణంగా గత ఏప్రదిమార్చిలో యీ మంత్రి వర్గం శాసన సభలో నోడిపోయింది.

—:o:—

కవులకు దేవి అవార్డుల పోటీకి తెలుగు నాటక పోటీ

హైదరాబాదు, జూన్ 14: కవులకు దేవి అవార్డు పొందేందుకు భారతీయ భాషా సంఘము పోటీకి ప్రదర్శనలను ఆహ్వానించింది.

ఈ పోటీకాలో ఉత్తమంగా ఎన్నికైన నాటకానికి రూ 5000 బహుమతి ఇవ్వడము జరుగుతుందని భారతీయ సంఘము ఒక ప్రకటనలో పేర్కొన్నది.

ఆంధ్రప్రదేశ్ నుంచి శ్రీ ఎస్. ఆర్. పంచిత్ రచియబడిన మలో నెమ్మదాలోరో అనే నాటకము భారతీయ భాషా సంఘము ఆంధ్ర ప్రదేశ్ విభాగము ఎన్నికచేసి, అందుకు అవార్డుకి జాతీయ సంఘానికి పంపింది ఆ ప్రకటనలో తెలియ జేసింది.

ఏలూరులో మూడు చోట్ల అగ్నిప్రమాదాలు

125 ఇండ్లు పరశురామప్రీతి: రు. 1 లక్ష ఆస్తినష్టం

ఏలూరు, జూన్ 14: ప్రధానంగా ఈ పేటనిలో పట్టణంలో మూడు ప్రదేశాల్లో 11 న అగ్నిప్రమాదం సంభవించింది. ఇందు వల్ల పారిజనులకు, ఇంకా యితరులకు సంబంధించిన 125 పైగా పూరిగుడిసెలు పరశురామప్రీతి అయ్యాయి. ఈ ప్రమాదం వల్ల సుమారు లక్ష రూపాయల నష్టం సంభవించింది. ఒక కుక్క, కొన్ని పశువులు మరణించాయి. ఈ సంఘటనలో ఒక పోలీసు కానిస్టేబుల్ సహాయం చేసి మంటల్లోపడ్డ కుర్రవాడి బాలుని కాపాడాడు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. ఉమాపతి జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ సత్యనారాయణరావు, మునిసిపల్ చైర్మన్ శ్రీ తూతా సత్యనారాయణ తదితర అధికారులు వెంటనే ప్రమాద స్థలాలకు వెళ్ళి, నిర్వాసితులైన వారికి సిట్ కాలాలోను, చర్యల అవసరాలలోను ఆశ్రయం కల్పించారు. రెండు ఫైర్ ఇంజన్లు మాత్రమే ఇచ్చట వుండడంవల్ల అధికంగా అగ్నిమాపక యంత్రాలకోసం జిల్లా కలెక్టరు, గుడివాడ తాడుక్కిగూడెం, చింతలపూడి నుండి పిలా యీన్ని ఆర్డరులు. రెవిన్యూ డివిజనల ఆఫీసరు శ్రీ ఎమ్. చంద్రశేఖరరావు, మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీ ఎస్. ఇ. బర్జిన్, మునిసిపల్ కమిషనరు శ్రీ జి. రామమూర్తి గారలు అగ్ని బాధితులను పరామర్శించి సహాయ కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. (వ్రా.)

—:o:—

సంక్షేమ జర్మనీ చే 15 లక్షల డాలర్ల సహాయం

కలకత్తా, జూన్ 14: భారత్‌లో పునరావాసం పొందుతూన్న బెంగాల్ శరణార్థులకు పశ్చిమ జర్మనీ 15 లక్షల డాలర్లు సహాయం చేసింది.

ఈ డబ్బు సమితి ద్వారా భారత్‌కు అందజేయబడుతుందని పశ్చిమ జర్మనీ దౌత్య ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ చెప్పారు.

బంగ్లా శరణార్థులకు భారత్ సహాయం

బంగ్లాదేశ్ ప్రధాని తాజుద్దీన్ కృతజ్ఞత

ముజిబ్‌నగర్, జూన్ 14: బంగ్లాదేశ్ నుంచి వచ్చిన లక్షలాది శరణార్థులకు రక్షణ కలిగించడంలో భారత ప్రభుత్వం చేస్తున్న కృషికి బంగ్లాదేశ్ ప్రభుత్వ ప్రధాని శ్రీ తాజుద్దీన్ అహ్మద్ అభినందనలు తెలిపారు.

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతిన్నందున లక్షలాది ప్రజలను పాక్ ప్రభుత్వం దేశం నుంచి తరిమివేసినందున స్వాధీన బంగ్లాదేశ్‌లో మాట్లాడుతూ అయనిచెప్పారు.

బంగ్లాదేశ్‌నుంచి అసంఖ్యాకంగావస్తున్న స్త్రీలు, పురుషులు పిల్లలను భారత్ ఆదరించినందుకు శ్రీ తాజుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రపంచ దేశాలు తగినంతగా సహాయం చేయకపోవడం విచారకరమన్నారు.

భారత్ వచ్చిన శరణార్థులు స్వదేశానికి తిరిగి వెళ్ళడానికి వీలుగా వారి సమస్యలు కలిసి చేసే రోజు కోసం వారు ఎదురు చూస్తున్నారని అయన చెప్పారు.

బెంగాలీలు, బెంగాలీయేతరుల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టేవి విధంగానే, హిందూ ముస్లిం ద్వేషాన్ని రెచ్చగొట్టడానికి జనరల్ యూహ్యాఖాన్ ప్రయత్నిస్తున్నారని, విముక్తి పోరాటాన్ని బలహీన పరచడమే పాక్ అధినేతల లక్ష్యమని, పైగా బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హింసా కాండనుంచి ప్రపంచ దృష్టిని మళ్లించడం కూడా అయిన ఉద్దేశమని, కాని బంగ్లాదేశ్ ప్రజలు ఒకే తాటిపై నిలబడినందున యూహ్యాఖాన్ కుట్రలు నెరవేరవని బంగ్లాప్రధాని హెచ్చరించారు.

సెక్ ముజిబుర్‌రెహమాన్‌కు భద్రత వుండేటట్లు చూడాలని ప్రపంచ దేశాలకు శ్రీ తాజుద్దీన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ రెహమాన్ విడుదలకు కూడా ప్రపంచ దేశాలు కృషి చేయాలని అయిన కోరారు.

డాకాలో తమను అరెస్టు చేయడానికి ముజిబుర్‌రెహమాన్ కుట్ర చేసినట్లు యూహ్యాఖాన్‌పేరిన ఆరోపణను బంగ్లాదేశ్ ప్రధాని ఖండించారు.

అగర్తాలాలోపై విరుగుళ్ళు

పాకిస్థాన్‌లో సైనిక నియంతృత్వాన్ని నిలబెట్టడానికి అగర్తాజ్యాలు ఆర్థిక, సైనిక సహాయం అందజేస్తున్నవని శ్రీ తాజుద్దీన్ నిమర్శించారు.

—:o:—

పిల్లలలో గుండె వ్యాధుల చికిత్స

విశాఖ కింగ్‌జార్జి ఆసుపత్రిలో ప్రత్యేక విభాగం

విశాఖపట్టణం, జూన్ 14: పిల్లలలో గుండెజ్వారుల పరిశీలనకు ప్రత్యేక విభాగాన్ని కింగ్‌జార్జి ఆసుపత్రిలో నెలకొల్పారు. గుండె వ్యాధుల నివారణకు (కార్డియాలజీస్ట్) డాక్టర్ డి. వెంకయ్యచౌదరి గుండె వ్యాధుల నివారణకు ఉత్తమమైన మార్గాన్ని గురించి వివరిస్తూ గుండె పరిస్థితి తెలియజెప్పే చికిత్సా విభాగాలను రోగులకు అందుబాటులో వుండేట్లు చేయాలన్నారు. ఈ కేంద్రాలలో నుజిక్షితులైన డాక్టర్లు, నర్సులు వుండి రోగులపట్ల తగిన జాగ్రత్త తీసుకోవాలన్నారు.

పెట్రోపోల్ వద్ద పాక్ సైనికుల కాల్పులు

భారత భద్రతా దళంచే ఎదురు కాల్పులు

బసీర్‌గాట్ (పశ్చిమబంగ్లా), జూన్ 14: పశ్చిమ పాకిస్థానీ సైనికులు తిరిగి నిన్న తెల్లవారు జామున పెట్రాపోల్ సరిహద్దు ప్రాంతంలో గల భారత సరిహద్దు భద్రతా దళం పోలీసులపై కాల్పులు జరిపారు. భద్రతా దళంవారు ఎదురు కాల్పులు జరిపారు. ఉభయపక్షాల కాల్పులు అరగంటసేపు జరిగాయి. భారత పక్షాన ఎలాంటి నష్టములూ జరుగలేదు.

—:o:—

విజయవాడలో అగ్నిప్రమాదం

విజయవాడ, జూన్ 14: ఈ పట్టణంలోని కృష్ణ లంకలో నిన్న రాత్రి 12 గంటల ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించి పది పూరిళ్ళు బాలిపోయాయి.

పరిశ్రమలకు సబ్సిడీ సౌకర్యం

రాష్ట్రం వెనుకబడిన 10 జిల్లాలకు కేంద్రంచే రు. 5 కోట్ల కేటాయింపు

తిరుపతి, జూన్ 14: వెనుకబడిన ప్రాంతాలలో నెలకొల్పిన పరిశ్రమలకు సబ్సిడీగా ఇవ్వడానికి చతుర్థ ప్రణాళిక మిగిలిన కాలానికి అయిదుకోట్ల రూపాయలను భారత ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందు నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని ఏడు జిల్లాలను ఎన్నిక చేశారు.

అలాంటి పారిశ్రామిక సంస్థలకు ఆర్థిక సహాయం మంజూరు రాయితీగా ఆర్థిక సౌకర్యం కూడా సమకూరుస్తారు.

రాష్ట్ర ప్రభుత్వం ముడి వస్తువులపైన, యంత్ర సరికరాలపైన, తయారయిన వస్తువులపైన విధించిన అమ్మకం పన్ను తిరిగి యిచ్చే కొంత సబ్సిడీ ఇస్తారు. చిన్నపరిశ్రమలలో 10 శాతం చేరకు పరిశ్రమలకు ఈ సౌకర్యం కలుగజేస్తారు. ఆరు సంవత్సరాల కాలానికి 10 శాతంపై పరిమితి ఉంటుంది.

మధ్యతరహా పరిశ్రమలపైన 10 శాతం, చిన్న తరహా పరిశ్రమలపైన 12 శాతం వినియోగించిన విద్యుచ్ఛక్తికి రాయితీ ఇస్తారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన సహకారసంఘాలు గాని, స్థానిక సంస్థల సహకారంతోనుండేగాని వినియోగించుకున్న కోటికి నీటి తీర్వ మినహాయిస్తారు. భూములు రాయితీ రేట్లకు ఇస్తారు. ఏడుసంవత్సరాల రక్షణ రూపాయల విలువగల పారిశ్రామిక సంస్థలకు ఈ రాయితీలు వర్తిస్తాయి. (స్టా.)

—:o:—

కాకినాడ, జూన్ 14: ఆంధ్ర యూనివర్సిటీ వైస్ చాన్సలర్ శ్రీ మరువాడ రామమోహనరావుకు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మార్చిలో పోస్టుచేసిన ఉత్తరం ఈనెల 5 న తేదీన అందింది.

ప్రత్యేక తెలంగాణా వల్ల ప్రయోజనం శూన్యం

వేర్పాటు వాదులు ఆత్మ విమర్శ చేసుకోవాలని బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 14: ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే, పేదవర్గాలవారికి అధికంగా వున్న ఈ ప్రాంతంలో ఆర్థిక పరిస్థితి పరిష్కారం కాగలదా లేదా అన్న విషయమై ప్రత్యేక తెలంగాణా వాదులు ఆత్మవిమర్శ చేసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఇక్కడకు 60 కిలో మీటర్ల దూరంలో గల సదాశివపేటలో నిన్న సాయంత్రం జరిగిన ఒక బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ వేర్పాటు వల్ల మరిన్ని ఉద్యోగాలు, మరిన్ని పరిశ్రమలు వచ్చే పక్షంలోను ఆర్థికాభివృద్ధికి మేము ఉండే పక్షంలోను ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటులు తాను అడ్డురానని అన్నారు.

కాని ఒక చిన్న రాష్ట్రంలో ఇవేవీ సాధ్యం కావన్న విషయం తమకు తెలుసునని అయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్‌కు చాలా కాలం నుంచి తాను ముఖ్యమంత్రిగా వున్నందున అధికారాన్ని అంటి పెట్టుకువి కూర్చోవాలన్న కాంక్ష తనకు లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్ర నాయకత్వంలోకి తాను ప్రవేశించిన తర్వాత తెలంగాణా ప్రాంతం బాగా అభివృద్ధి చెందినదని అయన చెప్పారు.

తెలంగాణా ఆందోళన వల్ల కలిగిన ఫలితం అభివృద్ధి కుంటుపడడం మాత్రమే నని, ఆ విధంగా యీ ఆందోళన తెలంగాణా వేలుకన్నా చెడుదే ఎక్కువ చేసిందని ముఖ్యమంత్రి అన్నారు.

ఆందోళనకారులు బస్సులను పాడు చేయడం, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడం చేశారుకూడా, యీ పద్ధతి వల్ల తుదకు కలిగిన నష్టం తమకేమీ గుర్తుంచలేదన్నారు.

విద్యార్థులు ప్రయోజనం పొందగలిగితే తాలాలాకోసం ఉద్యోగ కలాళలను తాము మంజూరు చేయగలమని అయన తెలిపారు.

కాంగ్రెస్ కార్యక్రమాన్ని విడదీస్తూ దారిద్ర్య నిర్మూలన జరుగుతుందని లోక్ సభకు జరిగిన ఎన్నికలలో కేవడిన నినాదాన్ని చిత్త శుద్ధితో అమలు చేయడం జరుగుతున్నదన్నారు.

స్వరన్ సింగ్ అమెరికా పర్యటన

అట్లాంటా, జూన్ 14: భారత విదేశీ వ్యవహారాల శాఖమంత్రి శ్రీ స్వరన్‌సింగ్ పారిస్ నుంచి మాంట్రియల్ మీదుగా నిన్న ఇక్కడకు వచ్చారు.

కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ మిచెల్‌షార్ప్ అయనకు స్వాగత మివ్వారు.

శ్రీ షార్ప్‌తో శ్రీ సింగ్ బంగ్లా శరణార్థుల సమస్య గురించి చర్చలు జరుపుతారు.

శ్రీ సింగ్ ఇంతకు ముందు మాస్కో, బాన్‌లనుకూడా సందర్శించారు. ఆ పైన నుంచి అయన వాషింగ్టన్, లండన్‌లు వెడతారు.

కేరళ మంత్రివర్గానికి ప్రమాదం ఏర్పడే సూచన

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గ నిర్ణయం ఫలితం

త్రివేంద్రం, జూన్ 14: కేరళలో మిత్రవారి కమ్యూనిస్టుపార్టీ వాయకత్వంలోని ఐక్య సంఘటన ప్రభుత్వం నుంచి ఉపసంహరించుకొని, ప్రతిపక్షంలో కూర్చోవాలని తీసుకున్న నిర్ణయాన్ని పి. ఎస్. పి. అమలు పర్చగానే కేరళలోని మంత్రి వర్గం గడ్డు స్థితిని ఎదుర్కొనవలసి వస్తుంది.

ఎనిమిది నెలల క్రితం ఏర్పడిన ఈ ప్రభుత్వానికి కొత్త కాంగ్రెస్ మద్దతు ఉంది. పి. ఎస్. పి. సభ్యులు ముగ్గురు వైదొలగడంతో శాసనసభలో ప్రభుత్వానికి మెజారిటీపోతుంది.

సభాపతి కాక, శాసనసభలో మొత్తం సభ్యులు 133 మంది ఉన్నారు. పి. ఎస్. పి. విడిపోవడంతో ప్రభుత్వ బలం (సభాపతి కాక) 66 అవుతుంది. ప్రతిపక్షాల బలం 67 అవుతుంది. సభాపతి వోటు వల్ల ప్రభుత్వానికి 67 వోట్లు మాత్రం వస్తాయి.

శాసనసభలో వివిధ పార్టీల బలాబలాలు ఇలా ఉన్నాయి.

కొత్త కాంగ్రెస్ 35, సి. పి. ఐ. నాయకత్వంలోని ఫ్రంట్ 36 (సి. పి. ఐ. 16, లీగ్ 11),

ఆర్. ఎస్. పి. 6, పి. ఎస్. పి. 3, మార్క్సిస్టుపార్టీ 6, ఎస్. ఎస్. పి. 2, కె. ఎస్. పి. 2, కేరళ కాంగ్రెస్ 14, సంస్థా కాంగ్రెస్ 4, ఐ. ఎస్. పి. 3, ఇండిపెండెంట్ 1, సభాపతి— 1, మొత్తం 134.

శాసనసభ బడ్జెట్ సమావేశం జూలై 12 న ప్రారంభం అవుతుంది. అప్పుడు వివిధ శాఖల పద్దులపై వోటింగు జరుగుతుంది.

జాతీయ కార్యవర్గం నిర్ణయంపై ఇక్కడి పి. ఎస్. పి. వర్గాల వారు ఆందోళన చెందుతున్నట్లు కనిపిస్తోంది. ఫ్రంట్ మంత్రి వర్గ మస్థిరతను దెబ్బతీస్తే ఎలాంటి చర్యనూ గాని, కార్యక్రమాన్ని గాని అమలు చేయడానికి పార్టీ కార్యకర్తలు అంగీకరించరని యీ వర్గాలవారు భావిస్తున్నారు.

1970 లో కేరళలో జరిగిన ఎన్నికలలో ప్రజలకు కొన్ని వాగ్దానాలు చేయడం జరిగిందనీ, మంత్రివర్గాన్ని పడగొట్టడం ఆ వోటులకు విరుద్ధమనీ ఈ వర్గాల వారు చెప్పుతున్నారు. మంత్రివర్గాన్ని దెబ్బతీసే ఎలాంటి నిర్ణయాన్ని అమలు చేయవద్దని రాష్ట్ర పార్టీ కార్యవర్గాన్ని, జాతీయ కార్యవర్గాన్ని పార్టీ కార్యకర్తలు కోరగలరని అంటున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ప్రస్తుతం హార్నియాతో చికిత్స పొందుతున్నారు. ఈయన ఆల్లై మొదటి వారంలో తిరిగి వస్తారు.

పార్టీ నిర్ణయంపై సి. ఎస్. పి. మంత్రి వ్యాఖ్య

మిశ్రమ మంత్రివర్గాలనుంచి వైదొలగాలని పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం తీసుకున్న నిర్ణయాన్ని ప్రత్యేక జాతీయ సమావేశం పరిశీలించవలసి ఉన్నందున కేరళలోని మంత్రివర్గానికి తక్షణ ప్రమాదం ఏదీ లేదని రాష్ట్రమంత్రివర్గంలోని పి. ఎస్. పి. మంత్రి శ్రీ ఎస్. కె. బాలకృష్ణన్ చెప్పారు.

తమకు సంబంధించినంతవరకు బహుశా కార్యవర్గం ఆదేశం ప్రకారం మంత్రివర్గం నుంచి వైదొలగాలని రాష్ట్ర పార్టీ కార్యవర్గం తమను ఆదేశిస్తే, మంత్రివర్గంనుంచి తప్పుకొనడానికి సిద్ధంగా ఉన్నామని అయన చెప్పారు.



గొప్ప నవకాశం!!

హెచ్‌ఎంటీ వారి కిట్ పి పెంటింగ్ కలర్ మిక్సింగ్‌మెషీనులు, రెడీస్టాకుమండీలభించును. వాయిదాల చెల్లింపు పద్ధతిపై యివ్వబడును.
Hindustan Machine Craft
D-1 Unity Building
J. C. Road, BANGALORE-2

చిట్టగాంగ్ జిల్లాలో కృత్రిమవరదలు

పాక్ అధికారుల కుట్ర

అగర్తలా, జూన్ 14: చిట్టగాంగ్ కొండ ప్రాంతాలలోను, సమీపంలో గల అప్రాంతాలలో కొన్ని ప్రాంతాలలోను వరదలు సృష్టించాలని తూర్పు బెంగాల్‌లో ఉన్న పాకిస్థాన్ సైన్యాధికారులు ప్రయత్నిస్తున్నట్లు తెలియవచ్చింది.

చిట్టగాంగ్ కొండ ప్రాంతంలో ఉన్న కప్తాయి జలవిద్యుత్ కేంద్రం వద్ద గల 16 స్లూయిస్ గేట్లను పాక్ అధికారులు కొన్నిరోజులక్రిందట ఉద్దేశపూర్వకంగామూసివేశారు. ఈ చర్య వలనలాగా జనకట్టు వద్ద నీటి నిట్టం బాగా పెరిగి పరిసరాలలో గల మనలోచారి, మియాసిర్కుక్, ఉరాపిర్కుక్, రంగ్‌పారా, హాల్దాలి ప్రాంతాలు వరదలలో మునిగి పోయాయి.

ఈ ప్రాంతాలు మిజోం పరిపాలనలో ఉన్నందున పాక్ సైనిక దళాలకు, మిజోలకు మధ్య ఉద్రిక్తత నెలకొంది.

స్లూయిస్ గేట్లను మూసివేసినందున హాల్దా, కంకా, మాతాముహారి నదులలో నీటి మట్టం ప్రమాదస్థాయికి మించిపోయింది.

ప్రమాదాన్ని సృష్టించిన జలవిద్యుత్ కేంద్రం మేనేజరు శ్రీ మహమ్మద్ మూసా వాలను స్లూయిస్ గేట్లను తెరిపించాలని పాక్ సైనికాధికారులు పట్టు శ్రీ మూసాను కాల్చివేసి ఆ గేట్లను బల్లి మూసివేశారు. నీటి మట్టం ఇంకా పెరిగితే చిట్టగాంగ్ జిల్లాలోని పెక్కు ప్రాంతాలు నీట మునుగుతాయి.

దీనివల్ల ప్రజలు ఆ ప్రాంతాల నుంచి తరలి పోవలసి వస్తుంది.

మద్రాసు నగరపాలకునికి రు. 5 లక్షల జరిమానా

మద్రాసు, జూన్ 14: పత్రికలను దొంగరవాణా చేసి, వాటిని ఉక్కడ విక్రయించడానికి ప్రయత్నించిన నేరంపై నగరంలోని ఒక నగర పాలకునికి అయిదు లక్షల రూపాయల జరిమానా విధించబడింది.

ఇవి స్మగ్లింగు అదనపు కలెక్టర్ తుకారామన్ పై విచారణ జరిపి పై విధంగా తీర్పు విధించారు.

ఆ వర్తకుడు విదేశాలనుంచి దొంగతనంగా తెప్పించిన పత్రికలను కూడా ప్రభుత్వం స్వాధీన పరచుకొనాలని కలెక్టర్ ఉత్తర్వు చేశారు. వాటిపై పదిలక్షల రూపాయలు.

ప్రాథమిక హక్కుల సవరణపై సంస్థా కాంగ్రెస్ అనిశ్చిత స్థితి

నిర్ణయాన్ని కార్యవర్గానికి వదలివేయాలని పి. సి. సి. అధ్యక్షుడు, కార్యదర్శుల ఘనం

న్యూఢిల్లీ, జూన్ 14: రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల అధ్యాయాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు ఇచ్చే సమస్యపై సంస్థా కాంగ్రెసు, ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షు, కార్యదర్శులు ఒక నిర్ణయానికి రాలేకపోయారు. వీరి రెండు రోజుల సమావేశం నిన్నటితో ముగిసింది.

ఇక్కడ యీ నెల 16న జరిగే పార్టీ కార్యవర్గం నిర్ణయానికి యీ సమస్యను వదలివేయాలని నిన్నటి సమావేశంలో పాల్గొన్న వారి అభిప్రాయంగా వ్యక్తమైంది.

పార్లమెంటుకు ఈ అధికారాన్ని ఇవ్వరాదని గిట్టేగా వ్యతిరేకించిన వారు శ్రీ మొరార్జీ దేశాయ్. తన హక్కులకు లోబడి పార్లమెంటుకు తిరుగు లేని అధికారం ఉన్నదనీ, కాని రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించడంలో సుప్రీం కోర్టు నిర్ణయమే బరారు కావాలని అయన వాదించారు.

ఈ సమావేశం అనంతరం పత్రికల వారితో పార్టీ కార్యదర్శి శ్రీ ఎస్. డి. మిశ్రా మాట్లాడుతూ, ప్రాథమిక హక్కులను సవరించే ఎలాంటి అధికారాన్ని పార్లమెంటుకు ఇవ్వరాదని శ్రీ మొరార్జీ సూచించారన్నారు.

ప్రాథమిక హక్కులను సవరించే అధికారాన్ని తీసివేయాలని మొదట శ్రీ గారీశంకర్‌రాయ్ (యు. పి) వాదించారు. పదోతరగతి ఎన్నికలకు ముందు జరిగిన ఎ. ఐ. సి. సి. సమావేశంలో స్వతంత్ర, జనసంఘం, సంస్థా కాంగ్రెస్ పక్షాలు ఈ విధంగా ఆలోచించాయి.

రాజస్థాన్‌కు బంగ్లాదేశ్ కాందిశీకులు

ఖాడియా వెళ్లడి

జైపూర్, జూన్ 14: కొంతమంది తూర్పు బెంగాల్ కాందిశీకులను రాజస్థాన్‌పంపి నట్లయితే వారికి కాయకష్టాలు తోడ్పడేందుకు కృషి చేయగలమని ముఖ్యమంత్రి శ్రీ మోహన్‌లాల్‌సుఖాడియా మొన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

రాజస్థాన్‌కు ఎంతమంది కాందిశీకులను పంపడం జరుగుతుందని ప్రశ్నించగా, ఎంతమందిని పంపవచ్చునని కేంద్రం అడిగిందే గాని, సంఖ్యను పేర్కొనలేదని శ్రీసుఖాడియా చెప్పారు. రాజస్థాన్ సాంకేతిక పరిస్థితులు తూర్పు బెంగాల్ కాందిశీకులకు సరిపడుతాయో లేదో పరిశీలించవలసింది కేంద్రప్రభుత్వమేనని కూడా అయిన అన్నారు.

—:o:—

మేఘాలయ శిబిరాలు: ప్రధాని సందర్శన

గౌహతి, జూన్ 14: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, నిన్న మధ్యాహ్నం మేఘాలయలోని గారోకొండల జిల్లా కేంద్రం తురావట్టణం చేరారు. ఆమె అన్నారు— మేఘాలయ సరిహద్దు ప్రాంతాలలోని బంగ్లా కాందిశీకుల శిబిరాలను మొన్న నిన్న సందర్శించారు.

ఆమె నిన్న ఉదయం ఇక్కడికి 14 మైళ్ల దూరంలోని బోర్జహార్ విమానాశ్రయానికి వచ్చారు. వాతావరణం సరిగా లేనందున ఆమె అక్కడ ఆగిపోయారు. కొంత సేపటికి వాతావరణం అనుకూలించినందున తురావట్టణం చేరారు. ఆమె నేడు ఢిల్లీకి తిరిగివస్తారు.

పంజాబ్ శాసనసభ రద్దు: కొత్త కాంగ్రెస్ విమర్శ: జనసంఘ హర్షం

చండీఘర్, జూన్ 14: కొత్త అకాలీ దళమ ఏర్పాటు చేసిన పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాం సింగ్ నిన్న రాష్ట్ర గవర్నర్ డాక్టర్ డి. పి. పవాలను కలిసికొని, రాష్ట్ర శాసనసభను రద్దు చేసినందుకు తీవ్ర పరిణామం తెలియ జేశారు.

అనంతరం శ్రీ గుర్నాంసింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ, గవర్నర్ నిర్ణయం పరిణామ నడి కాదనీ, లోందంపాటులో తీసుకొన్న నిర్ణయమనీ అన్నారు. బాదల్ మంత్రి వర్గానికి సెమారిటీ లేనందున, ఆయన సలహాను పాటించడని కూడా తాము గవర్నర్‌కు మాటిచ్చామన్నారు.

కొత్త కాంగ్రెస్ కార్యదర్శి విమర్శ

రాష్ట్ర శాసన సభను రద్దు చేయాలని గవర్నర్ నిర్ణయం తీసుకొనడం అశ్చర్యకరంగా ఉన్నదనీ, అది రాజ్యాంగ బద్ధమైనది కాదని కొత్తకాంగ్రెసు ప్రదేశ కార్యదర్శి డాక్టర్ శంకర్ దయాల్ శర్మ చెప్పారు. పెదా కిటెలి కొల్పోయిన ముఖ్యమంత్రి పదవిని గవర్నర్ పాటించి తీరవలసిన అవసరం లేదనీ, ఇది సంప్రదాయం స్థిరపడ్డదనీ చెపుతూ యిందుకు ఉదాహరణగా బీహార్ గవర్నర్ చర్యను పేర్కొన్నారు.

పాదిక్ ఆలీ వ్యాఖ్య

పంజాబ్‌లోని పరిణామాలపై సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పాదిక్ ఆలీ వ్యాఖ్య చేస్తూ, మంత్రి వర్గం పతనం ప్రభావం కాదనీ, మంత్రివర్గ పతనానికి కారణాలైన ఆనిపితి లోపాలను, కుట్రల నాతావరణం, పార్టీ మార్పులను గురించి ఆందోళన చెందవలసి

గంటల పంచాంగం

శ్రీ విరోధికృత్ సం. జ్యేష్ఠ బ. పంచమి

1971వ సం. జూన్ 15, మంగళవారం
మంగళ: సప్తమి: రా. 7.59, శతభిష: ప. 12.32, వర్జ్యం: సా. 6.34 మొదలు 8.04 వరకు.

1971 వ సం. జూన్ 16, బుధవారం
బుధ: బ. అష్టమి: సా.5.47, పూర్వాభాద్ర: ప. 11.10, వర్జ్యం: రా. 8.11 మొదలు 9.41 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొవరించిన
పెరవార యప్రియమగు తన మనంబునకును దా
నొరులకు నవి సేయకుటికి
నరయంబడు నరము ధర్మపదములు కిట్టన్
(సుభాషితములు)

శ్రీ విరోధికృత్ సం. జ్యేష్ఠ బ. పంచమి
మంగళవారం

పంజాబ్

—:o:—

దేశంలో ఇంకొక రాష్ట్రంలో మంత్రివర్గం పడిపోయింది. అది పంజాబ్‌లో అకాలీ మంత్రివర్గం. ఆ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి కొంతకాలంగా కొన్ని పార్టీలు కృషి చేస్తూ, వచ్చాయి. ప్రజాస్వామ్యంలో ఒక పార్టీ ప్రభుత్వాన్ని ప్రోసిపోసి, ఇంకొకపార్టీ అధికారంలోనికి రావడమన్నది పద్ధతే అయి వస్తుటికన్నీ, పార్టీల మార్పిడులు పోటీ పార్టీలు ప్రత్యామ్నాయ మంత్రివర్గాలను ఏర్పాటుచేసేధోరణులు ఎంతవరకు ప్రజాస్వామ్య ధర్మాభివృద్ధికి ఉపకారకం అవుతున్నాయన్నది ప్రశ్నగా మిగిలిపోతున్నది. అందుచేతనే ఇప్పుడు పంజాబ్‌లో బాదల్ మంత్రివర్గం రద్దు చేసి గవర్నరు విధించినప్పుడు రాష్ట్రపతి పాలన విధించారని విధిగా ఎవరికైనా అనిపిస్తుంది.

గవర్నర్ యొక్క ఈ చర్యను విమర్శిస్తున్న వారు—మొన్నటిదాకా పదవిలోనున్న ముఖ్యమంత్రి శ్రీ బాదల్ ఇచ్చిన సలహాను గవర్నర్ పాటించనవసరం లేదని వాదిస్తున్నారు. ఇటువంటి విషయాలు నిజానికి గవర్నరు విచక్షణకు సంబంధించినటువంటివి. ఆ పార్టీ, ఈ పార్టీ ఆయనకు చెప్పవలసినవి కావు. పంజాబ్ గవర్నర్ తన విచక్షణను ఉపయోగించి రాష్ట్ర శాసనసభను రద్దు చేశారు. ముఖ్యమంత్రి సలహాను పాటించారు. గవర్నరు యొక్క ఈ చర్య కొన్ని కొన్ని రాజకీయ పక్షాలకు ముఖ్యంగా కొత్త కాంగ్రెసు పక్షాలకు కొంత కష్టంకలిగిస్తున్నట్టు కన్పిస్తున్నది. పంజాబ్‌ల గవర్నరు శాసనసభను రద్దు చేసిన తరువాత ఆ కొత్త కాంగ్రెసు నాయకుల విమర్శను చూస్తేనే ఇది వ్యక్తం అవుతున్నది. ఈ విమర్శ చేయడంలో ఒకరు, అర ఈ కొత్త కాంగ్రెస్ నాయకులు గవర్నరు చర్య రాజ్యాంగ మర్యాదలకు తగినట్లు లేదని అనడానికి కూడా సాహసిస్తున్నారు. గవర్నర్ రాష్ట్ర శాసనసభను రద్దు చేయక పోతే పోతే పార్టీలకు మంత్రివర్గ నిర్మాణానికి అవకాశం ఇచ్చినట్లయితే అప్పుడు ఏర్పడిన మంత్రివర్గం స్థిరంగా నిలుస్తుందని నమ్మకం ఏమిటి? సెప్టెంబరు 1672 లో ఎన్నికలు జరిగినట్లయితే ఎన్నికలు వస్తున్నాయి. ఈ లోగా ప్రత్యామ్నాయ మంత్రివర్గం మొదలైనవాటితో నిమిత్తం ఏమిటి? ఎన్నికలు జరిగిన అనంతరమే తిరిగి మంత్రివర్గాలు మొదలైన విషయాలు చూసుకోవచ్చు.

ఒక మంత్రివర్గం పడిపోయినప్పుడు అనతిపార్టీలు కలసి రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల స్థితిలో ఉన్నాయా అన్న విషయాన్ని ఇక్కడ ఎవరైనా ఆలోచించవలసి ఉంటుంది. అట్లా ఆలోచిస్తే పంజాబ్‌లో ఆ స్థితి ఉన్నదని ఎవరికీ అనిపించదు. పదవం అధికారంలోకి రాగల కొనే పార్టీలకు మినహా ఇంకెవరికిగాని పంజాబ్‌లో ఉన్న పరిస్థితులు ఇంకొక అభిప్రాయానికి రాగల అవకాశమే కన్పించదు. అటువంటి పరిస్థితి అక్కడ ఉన్నప్పుడు గవర్నరు రాష్ట్రశాసన సభను రద్దుచేయడంకన్నా వేరు మార్గంలేదు.

ఈ సందర్భంలో గొందరు బీహార్‌లో అనుసరించబడిన పద్ధతిని ప్రస్తావించడం కూడా కన్పిస్తున్నది. అచ్చట ఆ పద్ధతి సరిపోయి ఉండవచ్చు. అయితే దీనిని గుకు బియ్యానికి ఒకటే మంత్రం లాగా అన్ని రాష్ట్రాలలోను ఒకటే పద్ధతి అనుసరించాలని ఎక్కడ ఉన్నది. ప్రజాస్వామ్య ధర్మ సుస్థిరతను కోరే ఎవరూ కూడా సుస్థిరమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వాలు ఏర్పాట్లకు అవకాశం అంతస్పష్టంగా కన్పించనప్పుడు, ఇప్పుడు పంజాబ్‌లో రాష్ట్రపతి పాలన అవలంబించే పద్ధతిని తప్పకుండా సమర్థించుతారు.

నిజానికి పంజాబ్‌లో పంటి గాని, లేక బీహార్‌లో పంటి గాని పరిస్థితులు ఏర్పడినప్పుడు, ప్రతి ఒక్కరాజకీయపక్షము గూడా అటువంటి రాష్ట్రాలలో విప్లవాలు జరగాలి; జరిగి పరిస్థితులు విశదమై రాజకీయవాతావరణం శుభమై ఆ పరిస్థితి కుదుటపడాలి — అన్న పద్ధతులలో ఆలోచించవలసి ఉంటుంది. అట్లాకాని ఏ ఇతరమైన ఆలోచన అయినా సరే రాజ్యాంగ మర్యాదలకు గాని, ప్రజాస్వామ్య ధర్మ మాతాలకు గాని విహితమైన ఆలోచనగా విజ్ఞులు ఎవరూ భావించరు. పార్టీల మార్పిడులతో అధికార వ్యామోహాలతో ఏ రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితి ఏర్పడినా సరే అచ్చట ప్రజల చేత తీర్పు చెప్పించవలసిందేగాని, మధ్యంతరపు ప్రక్రియలను అనుసరించడం రాజ్యాంగ ధర్మరక్షకాదు; ప్రజాస్వామ్య పద్ధతి కాజాలదు.

పంజాబ్ గవర్నర్ చర్యపై విమర్శ

1 వ పేజీ తరువాయి

బూటాసింగ్ పేర్కొన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఒక లేఖ గాంధీ, రాష్ట్రములో ప్రత్యామ్నాయ ప్రభుత్వము ఏర్పాటు అవకాశాల శోధనకు ప్రయత్నమేమీ జరుగలేదు అని శ్రీ బూటాసింగ్ పేర్కొన్నారు. మైనారిటీ ప్రభుత్వపు ముఖ్యమంత్రి సిద్దూను నైతికంగా చూచినా, న్యాయం, చట్టాల ప్రకారం చూచినా అమోదంగలదు అని ఆయన అన్నారు.

తక్షణమే రాజీనామా చేయకపోవలసినదిగా విజ్ఞప్తిని చేస్తూ, రాష్ట్రంలో ప్రజాహిత మైన ప్రభుత్వము ఏర్పాటుకు ప్రయత్నం జరగాలని ఆయన పేర్కొన్నారు. గవర్నరు చర్య విరుద్ధంగాను రాజ్యాంగంలోని ఉద్దేశ్యానికి విరుద్ధంగా నున్నది అని పార్లమెంటులోని కొత్త కాంగ్రెసు పార్టీ కార్యదర్శి, శ్రీ కృష్ణకాంత్ వివరించారు.

రాష్ట్ర గవర్నరు "జీనియస్ అంజర పాటులో", ముఖ్యమంత్రి అసెంబ్లీ విశ్వాసాన్ని చూరగొన్నారో లేదో పరిశీలించకుండానే వ్యవహరించారు, అని ఒక ప్రకటనలో శ్రీ కృష్ణకాంత్ పేర్కొన్నారు.

గవర్నరు 14న సమావేశం కావలసిన అసెంబ్లీని అకస్మాత్తుగా వాయిదా వేయడం తీవ్ర నేరం. ఆయన ఉద్దేశ్యం పదవికి తగిన చర్యకాదు అని కూడా శ్రీ కృష్ణకాంత్ అన్నారు. స్థానిక రాజకీయ ఒత్తిడికి ఆయన తలఒగ్గి ఈ చర్య తీసుకున్నట్లు కనిపిస్తున్నది" అన్నారు. 24 గంటలలో అసెంబ్లీ సమావేశం అవనున్న ఉన్నప్పుడు గవర్నరు చర్య మరీ వింతగా నున్నది అని ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మ విమర్శించారు. అసెంబ్లీకి ముఖం కనబరచటం తప్పించుకోవాడమే ముఖ్యమంత్రి ప్రయత్నంగా నున్నారు అని సంత్ విమర్శించారు.

శ్రీ సి. ఆర్. దేశికన్

డిప్యూటీ డైరెక్టరు: గ్రామీణ పరిశ్రమల (ప్రాజెక్టు: అనంతపురం)

చైనాళ్లలను పాడిచేయుచున్న కార్యాలాలు ఇదివరకే కొన్నియుండినా మరికొన్ని యీ పరిశ్రమలు బయలుదేరినవి. నున్నపురాయిని కాల్చి, పేలుళకపు నున్నమును అందించుచూ ఎత్తగు షెడ్డులతో ఇటీవలగా స్థాపింపబడినవి. కడప నల్ల బండలను పాలిష్ చేసి నమునుగానించే యాంత్రిక పాలిషింగు కార్యాలాలు కూడ ఈ లోపుగనే నెలకొలపబడినవి.

ఇంకా ప్రాజెక్టు ప్రాంతంలో నూనెగింజల సంపద కూడ విస్తారముగానే వున్నది. వేరుసెనగ, వత్తి విత్తనములు, ఆముదపు గింజలు, వేప విత్తనములు ఆధారంగాగల తైల పరిశ్రమల అభివృద్ధికి ఈ వనరులు మెండుగా తోడ్పడుచున్నవి.

ధర్మవరము: ఆ తాలూకా గ్రామములలో నుండు పగ్గములపై రేషం పట్టు చీరెలను నేయు నైపుణ్యముగల పారిశ్రామికులు వేల సంఖ్యలో మనారు. ఇంకా అనంతపురము గుతి, తాడిపత్రి తాలూకాలలో నూలుబట్ట అను నేయ. చేనేత పారిశ్రామికులు అనేకులు రేషం చీరెలు నేయుదురు. నేరి లాట మగ్గములపై రేషం చీరెలను నేయ చున్నారు. వీరిలో చాలమంది ధర్మవరములోని మాదిరి వీరకు స్వాధీనములో పనిచేయువారే. వారు కేవలము వజ్రాదికములో చీరెలను వేయించుచున్నారు. వీరికి మంచి చాకచక్యము, పనిలో న్యాయత ఉన్నాయి. కాని ఆరికసా మతలేదు. కుట్టు మగ ముమిదాడనేసిన రేషం చీరకు, అంచ కొంగు ప్రాముఖ్యముగా నుండును లాట మగ్గముపై వేసిన చీరకు, బుటా డిజైనులు చీరను అవరించియుండును రకరకములైన డిజైనులను జరితోనూ చిత్రించడము ఒక మెచ్చదగిన విశేషము. ఈ పట్టుచీరలని యు. మంచినేత, అకర్షణీయమైన రంగులు మనిక గలి ధర్మవరం చీరలని ప్రసిద్ధి చెంది, మన దేశములోనేకాక అమెరికా, కెనడా, యూరపు దేశములందు ఖ్యాతి నొంది. గిరాకీ పొంది, విస్తారముగా ఎగుమతి అగుచున్నవి.

పామిడి. మునిసిపల్ నగరము కాకపోయినా సౌకర్యములుగల ఒక చిన్నపూరు. 2000 మంది దర్జీ పనివారితో రెడిమేడ్ దుస్తులు తయారు చేయు 200 పరిశ్రమలతో, జౌంబాయి, అహ్మదాబాదు వస్త్రపరిశ్రమ అతో సంబంధము కలి వుండిన పూరు. వయసు వారిగా మగ పిల్లలకు ఆడబిడ్డలకు సరిపోవు నిక్కర్లు, సాకులు, గౌనులు, చొళ్లు, అల్‌వస్త్ర, పావడాలనేగాక యువతరము వారికి నైతమ ఉపయోగపడు. ప్యాంటు, సాకులు మంచి నైపుణ్యముతో తయారు చేయుచున్నారు. ఇవి ఆంధ్రదేశపు ప్రజలకు మాత్రమే కాక ఆల్ ఇండియా వారి ప్రత్యేక పథకము. ఇలా సందర్భములో మిక్కిలి కొనియాడదగినది.

గ్రామసీమలలో నిత్య పనివారికిగాని విశేష పారిశ్రామికునికిగాని అవసరముగా స్వల్పబుణ సహాయము బాధాకరము. కాని షరతులన్నీ పీలయినంత త్వరలో అతనికి అందుబాటు అగుచున్నది.

ప్రాజెక్టు ప్రయోజనము: ఈ పథకము అమలుపరచే సందర్భముగా మొదట 5 జిల్లాల వరకు మిళితమై యున్న ఒక చిన్న పాంతం—ధర్మవరము గుత్తి కూడేరు, సింగనమల తాడిపత్రి జిల్లాలకు మాత్రము తీసికోవడము జరిగినది. 1961 జనాభా లెక్కలనుసరించి ప్రాజెక్టు ప్రాంతంలో 4.65 లక్షల జనాభా 5 పట్టణములు, 369 గ్రామములలో నివసిస్తున్నది. ఈ ప్రాంతంలో మగ్గరాళ్లు సోప్‌సాన్ క్యాల్‌సైట్ మున్నవరాళ్ళు, నూర్జుల్స్, కడప నల్లరాళ్లు మొదలుగాగల ఖనిజ సంపద నిండినా నున్నది. తాడిపత్రి గుత్తి నగర పరిసరములందు మా రాయలచెర్వు గ్రామములలోనూ, మగ్గురాళ్లు, స్టీ సైట్ అన్ ఇండియా వారి ప్రత్యేక పథకము. ఇలా సందర్భములో మిక్కిలి కొనియాడదగినది.

గ్రామసీమలలో నిత్య పనివారికిగాని విశేష పారిశ్రామికునికిగాని అవసరముగా స్వల్పబుణ సహాయము బాధాకరము. కాని షరతులన్నీ పీలయినంత త్వరలో అతనికి అందుబాటు అగుచున్నది.

ప్రాజెక్టు ప్రయోజనము: ఈ పథకము అమలుపరచే సందర్భముగా మొదట 5 జిల్లాల వరకు మిళితమై యున్న ఒక చిన్న పాంతం—ధర్మవరము గుత్తి కూడేరు, సింగనమల తాడిపత్రి జిల్లాలకు మాత్రము తీసికోవడము జరిగినది. 1961 జనాభా లెక్కలనుసరించి ప్రాజెక్టు ప్రాంతంలో 4.65 లక్షల జనాభా 5 పట్టణములు, 369 గ్రామములలో నివసిస్తున్నది. ఈ ప్రాంతంలో మగ్గరాళ్లు సోప్‌సాన్ క్యాల్‌సైట్ మున్నవరాళ్ళు, నూర్జుల్స్, కడప నల్లరాళ్లు మొదలుగాగల ఖనిజ సంపద నిండినా నున్నది. తాడిపత్రి గుత్తి నగర పరిసరములందు మా రాయలచెర్వు గ్రామములలోనూ, మగ్గురాళ్లు, స్టీ సైట్ మగ్గములు కూడ తయారు చేయుచున్నారు.

సాదించిన ప్రగతి: వ్యావసాయిక, ఖనిజ పనులను ఉపయోగించుకొనుచూ పత్తి పనివారి నైపుణ్యతను ఆధునిక సాంకేతిక శక్తి నలన కార్మికులు. శ్రామికులు పొందిన నవీన అవకాశములను ఆధారముచేసికొని పరిశ్రమలను స్థాపించుటవలనే ప్రాజెక్టులోని గ్రామీణ ప్రాంతములయందు పారిశ్రామికీకరణ సంభవమగుట సాధ్యమగు. ఈ పథకము 1963లో ప్రారంభింపబడినది చిన్న పరిశ్రమల అభివృద్ధి అనాటికి చెప్పకోదగినంతగా జరుగలేదు. పూళ్లలోన పలె లలోను ఉద్యోగ అవకాశములు మరీ తక్కువగా నుండెడివి ప్రారంభదశలోనున్న సర్వసాధారణమైన పరిశ్రమల. మాత్రమే నడుచుచుండెడివి. వీనిని పూర్తి స్వాధీనతకు ఆదింపుటకూ, తగినంత పెట్టుబడి పరపతి సౌకర్యములు లేనిదానివలన సులభ సాధ్యమగా నుండెడిదికాదు.

పరిస్థితి యిట్లుండగా ప్రాజెక్టు కార్యకలాపములు ప్రారంభమయినవి. పరిగా అదే సమయమునకే అదృష్టవశమా అనటు అనంతపురము సమీపములో కూడేరు బ్లాకులో స్వయం సహాయ పద్ధతిలో ఒక పారిశ్రామిక క్షేత్రము నిర్మింపబడి, అప్పటికి ఆరు కార్యాలాలు కట్టబడి పని కుదుర్చుచుండినాయి. ఈ అవకాశమును పురస్కరించుకొని ప్రాజెక్టు తమ సహకారమును అందిస్తూ, ఈ ఆరు కార్యాలాలకు పెట్టుబడి, యితర వసతులకుగాను ఆర్థిక సహాయము రు 1,25,000ల ఇచ్చి, వీని పారిశ్రామికీకరణకు శుభసూచన చేసినది. పారిశ్రామిక క్షేత్రం ప్రగతి కూడ ఊరిత గతిని పుంజుకున్నది. ఫ్యాక్టరీల సంఖ్య 20దాకా పెరిగినది వాడకపు వస్తువులు. ఈ పారిశ్రామిక క్షేత్రంలో తయారగుచున్నవి. ఇదే మాదిరి ప్రాజెక్టు నుండి బుణ సౌకర్యమును పొంది తద్వారా క్రొత్తగా సాపించబడిన 120 చిన్న పరిశ్రమలలో సరుకుల తయారీ వలన 3000 మందికి నూతన ఉద్యోగ అవకాశము లేరుడుటయేగాక రు. 35 లక్షల విలువగల సామగ్రిని అదనపుగా ఉత్పత్తి చేయడం జరుగుచున్నది.

పామిడి ఇక్కడ రెడిమేడ్ దుస్తులను తయారు చేయు దర్జీపనివారి యొక్క హస్త లాఘవమును చాకచక్యమును గుర్తించి ఆ కళను ఇతోధికముగా వృద్ధి చేయు బూనడములో ప్రాజెక్టు ఒక విశిష్టమయిన పాత్ర నిర్వహించినది. 1966 సం. మొదలు నేటి వరకు 50 రెడిమేడ్ దుస్తులు తయారుచేయు సంస్థలకు రు 2 లక్షల వరకు ప్రాజెక్టు ద్వారానేకాక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియావారి ద్వారా కూడా బుణసహాయము అందించడమైనది అనగా రాబడు 500 మందికి పామిడిలో పని కల్పించడమన్నమాట. పామిడిలో ఈ దుస్తులు తయారు చేయడము. ఒక ప్రత్యేకమయిన కళాప్రదర్శనమనవచ్చు బొంబాయి, అహ్మదాబాద వస్త్రాల మిల్లులనుండి పనికి రాదని త్రోసివేసిన 4అం నుండి 10అం.వెడల్పుగల పేలికలను సేకరించి ఆ గుడ్డ ముక్కలతో సరిగా పోలిన యితర బట్టలను అమరిస్తూ, వివిధమైన రంగులు జోడించి, డిజైన్లు కల్పించి కండ్లకు చోద్యమయినటు ఒక దుస్తులను తయారు చేయుట సామాన్యమా? ఆ విధముగా తయారువేయబడిన దుస్తుల ధరల సరళము గానుండి తక్కువ సంపాదనాశక్తిగల పెద్దకుటుంబాలలో అగ్గిపెట్టెలు తయారుచేయు కార్యాలాలను నెలకొలుపబడినవి దాదాపు 15 కార్యాలాల యీ మధ్యనే స్థాపితమైనవి. ఇవి చిన్న కార్యాలాలయినా అన్నీకలిసి 1000 మందికి బ్రతుకుదెరువు చూపిస్తున్నాయి.

4. క్రిమిసంహారక అవుషధాలకు, పెరుగుతున్న గిరాకీని బట్టి ప్రాజెక్టులో యీ పరిశ్రమ జరుగు అవకాశమును బట్టి లాయల్‌చెర్వు, తాడిపర్తి పట్టణాలలో యీ పరిశ్రమను స్థాపించుట.

5. నల బండలను ఆధునిక పద్ధతిలో పాలిష్‌చేసి నునుపు చేయుట

6. పిల్ల బడుస్తులు, పెద్ద బడుస్తులు తయారుచేయుచున్న చిన్న పరిశ్రమికులు తిన్నగా ఆదనపు యంత్రములు, సాంకేతిక శిక్షణ అర్థిక సహాయము పొంది జెంట్స్ రెడిమేడ్ దుస్తులు తయారు చేయబడినవి.

పరపతి సౌకర్యములు: 1969 సం.వరకు ప్రాజెక్టు సంస్థ ద్వారానే 3% వడ్డీ రేటు పై చిన్న పారిశ్రామికులకు. వృత్తి తదితర పని వారలకు 2స్పర్శ% వడ్డీ రేటుపై పారిశ్రామిక సహకార సంఘములకు బుణము లభ్యమగుచుండినది. ఈ సూత్రము సవరించియే 160 సంస లకు రు. 12.50 లక్షలదాకాను, 400 గృహపరిశ్రమ పనివారలకు ఒక లక్ష రూపాయలదాకాను బుణసహాయము ఇవ్వబడినది

కాని 1970 సం. ప్రారంభము నుండి ప్రాజెక్ట ద్వారా ప్రభుత్వము ఒనర్చిన యీ సౌకర్యము కారణాంతరములచే నిలిపివేయబడినది. ఏలయనగా స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా వారి గ్రామీణ పరిశ్రమల ప్రాజెక్టుకు సంబంధించినంతవరకు ఒక్కొక్క దరఖాస్తునకు వారి అవసరము రు. 5000 దాకా మించకుండునట్లయితే సులభమైన పద్ధతిలో బుణ సహాయము చేయుటకై ఒక ప్రత్యేక పథకమును అమల పరచినారు ఎప్పటికలెనే ప్రాజెక్టు ఆఫీసు దరఖాస్తులను తీసికొని పరిశీలించి, బ్యాంకువారికి సిఫారసు చేయవలెను. ఆ సిఫార్సునుసరించి స్టేటు బ్యాంకువారు అప్పుల మంజూరు చేయుచున్నారు.

అనంతపురము. గ్రామీణ ప్రారిశ్రామిక పథకములో యీ అవకాశమును ఉపయోగించి వచ్చును.

పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం కొనసాగింపు

అమెరికా ప్రభుత్వం నిర్ణయం: పాక్ యుద్ధ యంత్రాంగం బలపడుతుందని జయప్రకాశ్ వ్యాఖ్య

న్యూయార్క్, జూన్ 14: యాహ్యాఖాన్ ఆయన అన్నారు.

ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని కొనసాగించాలని అమెరికా ప్రభుత్వం నిశ్చయించుకున్నట్లు కన్పిస్తున్నది. అంతే కాకుండా తూర్పుబెంగాల్ విషయంలో అనుసరిస్తున్న విధానాన్ని మార్చుకోవలసినదిగా పాకిస్తాన్‌ను ఒత్తిడి చేయడానికి ఆర్థిక సహాయం అనే సాధనాన్ని ఉపయోగించ రాదని కూడా వాషింగ్‌టన్ భావిస్తున్నట్లుగా తోస్తున్నది.

అమెరికన్ కాంగ్రెసు ప్రభుత్వ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తుందో లేదో చూడవలసి ఉన్నది.

అమెరికా విదేశీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ జోసెఫ్ సిస్కో మొన్న శనివారమునాడు చేసిన ప్రకటనల ఒట్టి విదేశీ వ్యవహారాల శాఖ ప్రకటనలను పత్రికలలో ప్రచురించిన తీరుబట్టి పరిశీలకులు సైతం అభిప్రాయానికి వచ్చారు.

పాకిస్తాన్ సైన్యం తూర్పుబెంగాల్‌లో జాతి హత్యాకాండను ప్రారంభించిన తరువాత మొట్టమొదటిసారిగా అమెరికా ప్రభుత్వం మొన్న శనివారంనాడు బాహాటంగా ఒక విషయాన్ని చెప్పింది. అదేమిటంటే "శాంతి యుతమైన రాజకీయ సర్దుబాట్లకు లోబడే తూర్పు పాకిస్తానులో మానవులపరిస్థితులను పునరుద్ధరించడం సాధ్యమని ఇస్లామాబాద్‌కు తాము చెబుతున్నట్లు శ్రీ సిస్కో పేర్కొన్నారు.

భారత, పాకిస్తాన్‌ల మధ్య శాంతి,భారతకు కాందిశీకుల ప్రవాహం నిలిపివేత, భారత్‌లోని కాందిశీకులు తూర్పు బెంగాలుకు తిరిగి వెళ్లడం మొదలయినప్పుడు కూడా పై శాంతియుత పరిష్కారం మీదనే ఆధారపడి ఉన్నాయన్న భావం సిస్కో ప్రకటనలో ధ్వనితమవుతోంది.

విదేశీ వ్యవహారాల శాఖ ఇలాంటి ప్రకటనలు చేయడం ద్వారా తమపై వచ్చిన ఒత్తిడిని పడలించి ఇస్లామాబాద్‌కు

ఏ పి ఏజెన్సీ ల్లాలలో హరిజనులకు గృహవసతి

తిరుపతి, జూన్ 14: షెడ్యూల్డ్ కులాలు, తెగలకు చిత్తూరు జిల్లా సహకార గృహ నిర్మాణ సంఘం రిజిస్టరయింది. కలెక్టరు శ్రీ పి. వి. రావు ఎక్స్ అఫీషియో చైర్మన్‌గా వ్యవహరిస్తారు. జిల్లా పరిషత్ అధ్యక్షులు తదితరులు సభ్యులుగా ఉంటారు. రాష్ట్ర సహకార గృహ నిర్మాణ సంఘానికి యిది అనుబంధంగా వుంటుంది.

రు 1800ల విలువచేసే కొకుపం ఇండ్ల నిర్మించడానికి 24 లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం ఏర్పాటు చేశారు. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో 1250 గృహాలు నిర్మిస్తారు.

జిల్లాలోని వాలంటరీ సంస్థ ప్రతిపాదన మేరకు ప్రాంతాలలోనూ 150 గృహాలు నిర్మించాలని పథకం వారు నిర్ణయించారు. మొదటి సంవత్సరం తిరుపతి, మదనపల్లెలలో నిర్మాణం ప్రారంభించాలనుకున్నారు.

ఇళ్లస్థలాలు కేటాయించడం, నిధుల కొరత కారణంగా గృహాలు నిర్మించని వారికి ప్రాధాన్యం యిస్తారు. ఇళ్లు కట్టే సభ్యుల మేరకు సభ్యులను చేర్చుకోవడాన్ని నిలిపివేశారు. ఎక్కువ మంది సభ్యులను తరువాత చేర్చుకుంటారు. రెండు చోట్లగృహాల నిర్మాణం కావలసి ఉన్నట్టు తెలుస్తున్నది.

గిరిజనులకు 18 శాతం, మిగిలిన వారికి 82 శాతంలకు అవకాశం కల్పించబడింది. (స్వ. వి)

తూర్పు గోదావరిలో 2 వేల గృహాల నిర్మాణం

కాకినాడ, జూన్ 14: తూర్పు గోదావరి జిల్లాలో ఈవరకే స్థలాలు కేటాయించిన షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు వారి జనులకు రెండు వేల గృహాలు నిర్మాణం చేయాలని తూర్పు గోదావరిజిల్లా షెడ్యూల్డ్ కులాల షెడ్యూల్డ్ తెగల సహకార గృహ నిర్మాణ సంఘం డైరెక్టర్లతోర్డు సమావేశంలో పథకం రచించారు. జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. మాలకొండయ్య అధ్యక్షత వహించారు. వచ్చే యింటికి రు. 1800 ల, రు. 2000 ల మధ్య ఖర్చు అవుతుందన్నారు. రు. 1800ల మేరకు ఋణం యిస్తారు. వీటికు నూరు రూపాయల చొప్పున 18 వాయిదాలలో వసూలు చేస్తారు. ఖాళీ ప్రాంతాలలోను, ముంపు ప్రాంతాలలోను గృహాలను నిర్మిస్తారు. (స్వ. వి.)

పశ్చిమగోదావరిలో 21.6 లక్షల రూపాయల పథకం అమలు

ఏలూరు, జూన్ 14: వెనుకబడ్డ కులాల, తెగల వారికోసం నిర్వహించబడుతున్న గృహ వసతి సహాయకార్యక్రమంలో జిల్లాలో 1000 గృహాలు, ఏలూరు పట్టణంలో 200 గృహాలు 21.6 లక్షల రూపాయల ఖర్చుతో ఈ సంవత్సరం నిర్మాణం చెయ్యబడుతున్నాయి. అచంటలో సాంఘిక సంక్షేమ బాలికాశ్రమ పాఠశాల వసతి గృహ నిర్మాణానికి 35,000 రూపాయలు గ్రాంటుఇవ్వడానికి మొగల్తూరు, పాడూరు సమితులలో వరుసగా రు. 75000, 50,000 రూపాయలు రూపాయల నిర్మాణానికి వ్యాకాపాలకు నిర్వాణ టుకి, మరియు వెనుకబడిన కులాల, తెగల వారి వైద్య సదుపాయాల కొరకు వెచ్చించుటకు ఇచ్చుట జరిగిన జిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశంలో ఆమోదించబడినది.

పశ్చిమగోదావరిజిల్లా పరిషత్ స్థాయీ సంఘ సమావేశానికి ఇటీవల ఇచ్చుట అధ్యక్షత వహిస్తూ జిల్లా కలెక్టర్ శ్రీ కె. సుబ్రహ్మణ్యం పాలకొల్లలోని పారిశ్రామికుల స్థానిక పారిశ్రామికవాటికను తగిన ఖర్చు పనియాగించుకోవలసిందని కోరారు.

జిల్లాలో జనసీయమైన ఫలితాలు సాధించే పాటశాలలకు ప్రత్యేక పారితోషికంగా ప్రతి సంవత్సరము 1500 రూపాయలు ఇచ్చుటకు విద్య విషయక స్థాయీ సంఘం ఆమోదించింది. పరిషత్ రహదారులు, భవనములు, యంత్ర పరికరములు సంబంధి పనుల ఖర్చులకు గాను 6.81 లక్షల రూపాయలు ఈ సంవత్సరానికు మంజూరు చేయబడినవి.

వాగుల్లు, తాబుకు పంచదార ఫ్యాక్టరీలకు సంబంధించిన కార్యక్రమాల ఖర్చులకుగాను వెనక అభివృద్ధి సంఘం వారిచే ఏర్పాటు చేయబడిన 85,000 రూపాయలు కూడా మంజూరు చేయబడినవి.

పరిషత్ కార్యదర్శి శ్రీ బిజాష్టియన్ రాజ పరిషత్ నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. ఈ సమావేశానికి చైర్మన్ శ్రీ అబ్బూరి బాబీనాయుడు, తదితర సభ్యులు హాజరైనారు. (స్వ. వి.)

బందరు సమీప గ్రామాలలో అగ్ని ప్రమాదాలు

మచిలీపట్నం, జూన్ 14: ఇళ్ళకడు అయిదు మైళ్ళ దూరంలోని పెదనలో, చిన్న తిప్పవారుపాలెంలో అగ్నిప్రమాదం సంభవించి రెండు పూరిండ్లు, దగ్ధమయినవి. రు 18 వేల ఆస్తి నష్టం అయివుంటుందని భావిస్తున్నారు.

పెదనలోని మొన్నరాత్రి ఒక పూరిల్లు కాలిపోయింది. ఇది దుండగుల చర్యగా అనుమానించబడుతున్నది. నష్టం రు 4 వేల వుంటుందంటున్నారు. చిన్న తిప్పవారుపాలెం లో గల ప్రమాదానికి కారణం ఒక పెండ్లి సందర్భంలో టపాకాయలు తయారుచేస్తున్నట్టు పరిగణిస్తున్నారని అని చెబుతున్నారు.

ఇళ్ళకడు సుమారు 10 మైళ్ళలోని నూజివీడులోని మొన్న రాత్రి ఒక ఇల్లు పూర్తిగా కాలిపోయింది. రు. 30 వేలు నష్టం అయినట్టు అంచనా.

ఇళకడు సుమారు 8 మైళ్ళలోని మాతూరులో మొన్న రెండు గడ్డి వాములు తగలబడి పోయినవి.

దివి తాలూకాలోని వేమూరు గ్రామంలో గడ్డి వామి బట్టలో దగ్ధంఅయింది. రు. 600 నష్టం.

ఈ ప్రమాదాల సమాచారం అందిన తక్షణమే, శ్రీ కె. ఆదినారాయణ ఆధ్వర్యంలో అయా గ్రామాలకు అగ్నిమాపక శకటాలు పంపారు. మంటలను అర్పివేసినై. (స్వ.వి.)

ఎస్. ఎస్. పి. తో విలీనం ప్రతిపాదన

పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గంలో చర్చతీరు

ఖురంపూర్, జూన్ 14. ఎస్. ఎస్. పి. పి. ఎస్. పి.ల విలీనీకరణాన్ని రెండు పార్టీలకు చెందిన బృందాల చర్చలలో కుదరిన మేరకు యిదా బయటపడ్డాయి. పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం మొన్న చర్చలు తీసుకున్నప్పుడు పాల్గొన్న అధ్యక్షుడు జయప్రకాశ్ నారాయణ్ పార్టీ జాతీయ నాయకులతోనూ, రాష్ట్ర స్థాయి నాయకులతోనూ లభిస్తున్న సంప్రదింపులు పరిశీలిస్తూ, ముసాయిదా బట్టలను లోతుగా పరిశీలించి, ఆమోదించవలసి వస్తుందని పేర్కొన్నారు.

ముసాయిదా బట్టలను ఆమోదించినట్టు ఆంధ్ర, కేరళ, పశ్చిమబెంగాల్, బీహార్ రాష్ట్రాలలో తాము ఏలాంటి చిక్కులను ఎదుర్కోనవలసి రాదన్న విశ్వాసాన్ని పార్టీ వర్గాలవారు వ్యక్తం చేశారు.

జాతీయత, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, మతాతీత విధానాలతో విశ్వాసం కల పార్టీలతో కలసి పార్లమెంట ప్రభుత్వాలను ఏర్పాటు చేసే రాజకీయాలకు సమైక్య పార్టీ దూరంగా వుంటుందని ముసాయిదా బట్టలలో పేర్కొన్నట్టు. కొత్తకాంగ్రెసు యిలాంటి పార్టీలతో ఒకటని అది అభివర్ణించింది.

అంతేకాక విలీనీకరణ ఫలితంగా జేన, పశ్చిమబెంగాల్, రాష్ట్రాల మంత్రులు మంత్రివర్గాలలోని తమ పార్టీ మంత్రులను పి. ఎస్. పి. ఉపసంహరించవచ్చు. అలాగే బీహార్‌లోని పి. పి. డి. ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించ వచ్చు.

ఈ విషయాన్ని ఎలాంటి చిక్కులూ లేని పార్టీ నాయకత్వం భావిస్తోంది. రాష్ట్ర విభాగాలు జాతీయ కార్యవర్గం నిర్ణయానికి కట్టుబడి వుండగలవని విశ్వాసం నాయకత్వానికి వున్నది.

బీహార్‌లోని మిశ్రమ మంత్రివర్గం ఎస్. ఎస్. పి. పార్టీ ఉపసంహరించుకునే ఖరిపార్టీ నేడు పరిశీలన జరుగుతుంది.

నిన్నటి సమావేశంలో ప్రసంగించినవారిలో పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. గోరే, ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రేమ్‌భాటియా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ ఎన్. రామచంద్రరావు, పంజాబ్‌కు చెందిన శ్రీ హరిభజన్‌సింగ్, శ్రీ కృపాల్‌సింగ్, బీహార్‌కు చెందిన శ్రీ బసవన్‌సింగ్, శ్రీ రమాపతిసింగ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రీ సత్యదేవ్, శ్రీ గ్యానేంద్రశ్రీవాస్తవ ఉన్నారు.

పరంపరాంతరూపాడా సోషలిస్టు శక్తులు సమైక్యం కావాలని పోరాడుతూ, ముసాయిదా బట్టలలోని పార్టీ జాతీయ కార్యవర్గం ఆమోదించాలని కోరారు.

ముసాయిదా బట్టలలోని పి. ఎస్. పి. జాతీయ కార్యవర్గం ఆమోదించిన అనంతరం ఎస్. ఎస్. పి. జాతీయ కార్యవర్గం వచ్చేవారం ఢిల్లీలో సమావేశమై చర్చిస్తుంది.

ఆ తరువాత ఆ ముసాయిదాను ఈ నెలాఖరులోగాని, వచ్చే నెలారంభంలోగాని ఏర్పాటు కానున్న పి. ఎస్. పి. జాతీయ మహాసభ ముందు ఉంచడం జరుగుతుంది.

ఇదివరకే సిమ్లాలో జరిగిన ఎస్. ఎస్. పి. జాతీయ మహాసభ, అగస్టు 31వ తేదీలోగా రెండు పార్టీల విలీనీకరణకు కృషి చేసేందుకు కార్యవర్గానికి అధికారం యిచ్చింది.

రెండు పార్టీల సంతనాల బృందాలు జరిపిన చర్చలపై శ్రీ ఛాన్‌కో ఒక వివరిక సమర్పించడంతో నిన్న కార్యవర్గంలో చర్చ ప్రారంభమైంది. ముసాయిదాను ఏలాంటి మార్పులు చేయకుండా ఆమోదించాలని శ్రీ భానన్ ఏకార్పు చేశారు. ఎస్. ఎస్. పి. జాతీయ కార్యవర్గం కూడా అలాగే చేస్తుందని తన అభిప్రాయాన్ని అయన వ్యక్తం చేశారు.

శ్రీ గోరే దేశంలో రాజకీయ పరిస్థితి వివరించి, కొత్తకాంగ్రెసు ఎన్నికలముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించిందని విమర్శించారు.

మొన్నటి సమావేశంలో ప్రసంగించినవారు ఎవరూ తీర్మానానికి ఏలాంటి సవరణలు ప్రతిపాదించలేదు. అయితే కొత్తపార్టీ ఏర్పాటుకు పలువురు సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. సంయుక్త పార్టీ ప్రధమ జాతీయ మహాసభలో విలీనప్రతిపాదన రూపొందించడం జరుగుతుందనీ, ఈలోగా సమిష్టి సంఘం కొన్ని నిబంధనలను అమోదించగలదని కార్యవర్గం తరువాత తెలియజేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ పి. ఎస్. పి. కార్యదర్శి శ్రీ రామచంద్రరావు, ఇటీవల సంస్థా కాంగ్రెసు కార్యవర్గం నుంచి రాజీనామా చేసిన శ్రీ ఎస్. సంజీవరెడ్డితో తాము జరిపిన చర్చల సారాంశాన్ని కార్యవర్గానికి తెలియజేశారు.

కేరళ రాష్ట్ర ప్ర. ఎస్. పి. అధ్యక్షుడు శ్రీ ఎ. కేశవన్, బీహార్ ప్ర. ఎస్. పి. నాయకుడు శ్రీ మారజనారాయణసింగ్ మరి ఇండియన్ సోషలిస్టు పార్టీ నాయకులతో తాము జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలను గూర్చి ప్రధాన కార్యదర్శి కార్యవర్గానికి తెల్పారు.

ఎస్. ఎస్. పి., పి. ఎస్. పి. తదితర సోషలిస్టు శక్తుల విలీనీకరణపట్ల అసక్తి చూపుతూ, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన లోక్ రాజ్ పార్టీ నాయకులు శ్రీ భానన్‌కు లేఖలు వ్రాసినట్లు కూడా కార్యవర్గానికి తెలియజేయడం జరిగింది.

జాతీయ కార్యవర్గంలో మొత్తం 22 మంది సభ్యులలో అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి సహా 12 మంది ఏభుల సమావేశానికి హాజరవుతున్నారు. వీరుకాక 20 మంది ప్రత్యేక ఆహ్వానితులు కూడా హాజరు అవుతున్నారు. శ్రీయుతులు ఎస్. ఎన్. ద్వివేది, హెచ్. వాలియా, హెచ్. ఎ. కాపర్, సమర్‌సమా సమావేశానికి హాజరుకాలేక పోయారు.

రెండు పార్టీలవారుకలసి మధ్య ఏప్రిల్‌నెలారంభంలో సంప్రదింపులు ప్రారంభమయ్యాయి. విలీనీకరణ సత్వరం జరిగేటట్లు చూడాలన్న కోరిక వ్యక్తం అయింది. మే 8వ తేదీన పి. ఎస్. పి. తరువాత ఆ పార్టీ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి ఎస్. ఎస్. పి. తరువాత ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి, సంయుక్త కార్యదర్శి సమావేశమయ్యాయి.

మే 25వ తేదీన మళ్ళీ సమావేశం జరిగింది. ఎస్. ఎస్. పి. తరువాత అధ్యక్షుడు శ్రీ కర్పూరీఠాకూర్, ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జి ఫెర్నాండెజ్, సంయుక్త కార్యదర్శి శ్రీ కమలేశ్, శ్రీ ఎస్. ఎం. జోషి, పి. ఎస్. పి. తరువాత శ్రీ గోరే, శ్రీ ప్రేమ్‌భాటియా, శ్రీ దండ్వాటే, శ్రీ శేఖర్‌కుమార్ పాల్గొన్నారు.

వివిధ సమస్యలపై అనుసరించే విధానాన్ని పేర్కొనే ఉమ్మడి ముసాయిదాను రూపొందించడానికి సమావేశం అంగీకరించింది. శ్రీయుతులు ఫెర్నాండెజ్, దండ్వాటే ఆ ముసాయిదాను రూపొందించారు.

రాజనారాయణ్ వలం సమావేశం

అల్లాబాద్, జూన్ 14: ఉత్తరప్రదేశ్ ఎస్. ఎస్. పి. కార్యవర్గం నుంచి శ్రీ రాజనారాయణ్‌ను సస్పెండ్ చేసినట్లు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఉగ్రసేన్ ఒక పత్రికా లక్ష్యంలో ప్రకటించిన సమయంలోపే ఎస్. ఎస్. పి. లోని శ్రీ రాజనారాయణ్ మద్దతు దారులు విన్న యిక్కడ యు. పి. సంయుక్త సోషలిస్టు పార్టీ వార్షిక సభను ప్రారంభించుకున్నారు.

ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితుడుగా శ్రీ రాజనారాయణ్ హాజరవుతున్నారు. ఆంధ్ర ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ బద్రిసింగ్ పిట్టీ ఈ సభను ప్రారంభోత్సవం జరిపారు. ఇది 'సక్రమము, చట్టబద్ధము అయిన సమావేశమని అయిన అన్నారు.

పార్టీలో అందరిగాంధి అనుకూల వాదులను పార్టీని విడిచి వెళ్ళవలసిందిగా శ్రీ పిట్టీ కోరారు.

అల్లాబాద్ సమావేశం అక్రమము, చట్టవిరుద్ధము అని శ్రీ ఉగ్రసేన్, ఎస్. ఎస్. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ ప్రకటించారు.

కేరళ బెంగాల్ ప్రభుత్వాలనుంచి పి. ఎస్. పి ఉపసంహరణ సమస్య

వచ్చేవారంలో నిర్ణయం జరిగే సూచన

బులందేషహర్, జూన్ 14: కేరళ, పశ్చిమ బెంగాల్ సంకీర్ణ మంత్రివర్గాలనుంచి ప్రజా సోషలిస్టు మంత్రులను ఉపసంహరించే విషయమై ప్రజా సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు పార్టీలోని సీనియర్ నాయకులతో వచ్చేవారం చర్చలు జరిపి, ఈ ఉపసంహరణ ఎప్పుడు జరగవలసిందీ నిర్ణయిస్తారని పిన్న పార్టీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

బీహార్ విషయంలో సంకీర్ణ మంత్రివర్గంలో పాల్గొనాలన్న ముఖ్యమంత్రి భోలాపాస్వాన్‌శాస్త్రి అభ్యర్థనను ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం త్రోసిపుచ్చింది. అంతే గాకుండా భోలాపాస్వాన్‌శాస్త్రి పాయకత్వం క్రింద ఉన్న ప్రగతిశీలక విధాయక దళ్ సంచి కూడా ప్రజా సోషలిస్టు వర్గం నిష్క్రమించాలని నిర్ణయించింది.

పశ్చిమ సోషలిస్టు పార్టీ, అటు కేంద్రంలోనూ, అటు రాష్ట్రాలలోనూ బాధ్యతయుతమైన ప్రజాస్వామిక సోషలిస్టు ప్రతిపక్షంగా వ్యవహరించగలదని ముంబయిలో ప్రకటనలో పేర్కొనడం జరిగింది. కొత్తకాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా అతివాద సోషలిస్టు సంఘం తమ పార్టీ ప్రతిపాదించగలదని ముంబాయి దాటో పామీ ఛ్యుబల్ జరిగింది. జాతీయతకు ప్రజాస్వామ్యానికి అవసరమైన సోషలిజానికి వ్యతిరేకమైన పార్టీలతో ఐక్య సంఘటనలను నిర్మించే పద్ధతిని వమైక్య సోషలిస్టు పార్టీ త్యజిస్తుందని స్పష్టం చేస్తూ, సంస్థా కాంగ్రెసు, జనసంఘం, స్వతంత్రపార్టీ, సి. పి. ఐ. (మార్క్సిస్ట్) సి.పి.ఐ. ఇవి జాతీయత, ప్రజాస్వామ్యం లౌకిక తత్వం సోషలిజాలను వ్యతిరేకించే పార్టీలుగా ముసాయిదాలో పేర్కొన్నారు.

సమైక్య సోషలిస్టుపార్టీ సోషలిస్టు విధానాల అమలుకు తమవంతుగా ప్రజా పోరాటాలను, ఆందోళనలను నిర్వహిస్తుందని, అయితే కొన్ని ప్రత్యేక సమస్యల విషయంలో, శాంతియుతంగా ప్రజాస్వామ్య విహితంగా వ్యవహరించే షరతుపై మిగతా పార్టీల సహకారాన్ని పొందడానికి ప్రయత్నిస్తుందని కూడా ముసాయిదాలో పేర్కొనడం జరిగింది.

ఇండియన్ సోషలిస్టుపార్టీ, భారత రిపబ్లికన్‌పార్టీ, తదితర ప్రజాస్వామ్య సోషలిస్టు పార్టీలలో తమలో కలవాలని సమైక్య సోషలిస్టు పార్టీ విజ్ఞప్తి చేసింది. ఆ పార్టీలు అందుకు సుముఖంగా ఉన్నట్టయితే సమైక్య సోషలిస్టుపార్టీ అడాక్ కమిటీలో వాటికి తగిన ప్రాతినిధ్యం కల్పించ జరుగుతుంది.

దేశానికి క్షేమంకాని లోటు బడ్జెట్

జూనియర్ ఛాంబర్‌లో శ్రీ వీరభద్రరావు ప్రసంగం

విజయవాడ, జూన్ 14: నిర్మాణాత్మక మైన ప్రణాళికలు రూపొందించుకోలేక పోతున్నందుకు, ప్రతిపక్ష లోటుబడ్జెట్ ప్రవేశ పెడుతున్నారని, లోటుబడ్జెట్ దేశానికి క్షేమం కాదని అంటూ నిన్న ఉదయం దుర్గాభవన్‌లో జరిగిన విజయవాడ జూనియర్ ఛాంబర్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆంధ్రరాష్ట్ర ఫైనాన్స్ అక్కౌంటెంట్స్ సంఘం అధ్యక్షులు శ్రీ కొట్ట వీరభద్రరావు పేర్కొన్నారు.

చాంబర్ అధ్యక్షులు శ్రీ ఎస్. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎ. ఎస్. చటర్జీ చాంబర్ కార్యక్రమాలు గూర్చి వివరించారు.

నిన్న కొత్తగా చేరిన ఆర్గురు సభ్యులను శ్రీ వి. వి. సూర్యనారాయణ పరిచయం చేశారు.

ముఖ్య అతిథి శ్రీ కోటేశ్వరభద్రరావు గూర్చి శ్రీ టి. సి. లివాయితే పరిచయ ప్రసంగం గావించారు.

బడ్జెట్— మనకు అన్న అంశంపై శ్రీ వీరభద్రరావు ప్రసంగిస్తూ మన బడ్జెట్ ఎప్పుడూ లోటు బడ్జెటుగానే వుంటున్నదని ప్రణాళిక విజయాలు సాధించుటలో కృతకృత్యులు కాలేకపోతున్నారని, దానికి కారణం సరియైన పద్ధతిలో కార్యక్రమాలు రూపొందించుకోలేక పోవటమేనని పేర్కొన్నారు. ఆయన ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు. "ఒక్కొక్క విషయాన్ని ఒక్కొక్క దఫా తీసుకుని దాని అభివృద్ధికై కృషి చేయాలి. ఒక్కసారిగా అన్ని విషయాలలోను అభివృద్ధి సాధించడమన్నదంటే అది అసాధ్యమవుతుంది. సాంఘిక సంక్షేమ కార్యక్రమాలన్నీ ఖర్చు చేసే సొమ్ము పూర్తి నిరుపయోగం.

పన్నులు చెల్లించేవారికి కూడా తమకు తెల్పించే వస్తువులు సక్రమంగా వినియోగించబడుతున్నాయనే సదభిప్రాయం కలగాలి. ఈ నాడు అది కరువయింది. ఈ దఫా బడ్జెట్‌లో జీతాలపై పరిమితి విధించడం కొంత సమంజసంగానే వుంది. కానీ లాంటి వాటివి సంబంధ పద్ధతులలోనే ఈ దఫా స్థానిక లుండకపోవడం జరిగింది. గతంలో పరిశ్రమలకు ఇచ్చిన కొన్ని రాయితీలు ఈ దఫా బడ్జెట్‌లో తీసుకుండా పోకపోవడమన్న అభివృద్ధి కుంటుపడే సూచనలు కన్పిస్తున్నాయి.

ఆదాయపు పన్ను సర్‌చార్జి పెంచడం వలన రూ 18 వేలు ఆదాయం, పైబడినవారు, మధ్యతరగతివారు ఎక్కువగా నష్టపోతారు.

సుప్రీంకోర్టు ఇచ్చిన కొన్ని తీర్పుల సమీక్షించి, పన్నులు చెల్లించేవారికి గతంలో కొంత ఉపయోగాలు ఉండేవి. ఈ దఫా బడ్జెట్‌లో అలాటి ఉపయోగాలేమీ పరిగణన లోకి రాకుండా తమ మార్పులు చేశారు అని వివరించారు.

శ్రీ వి ఆర్. శాస్త్రి వందన సమర్పణ చేశారు.

రాజమండ్రి, జూన్ 14: ఇక్కడ ఒక లాడ్జిలో మకాం చేస్తున్న రేడియో క్రైమెన్సు యూనియన్ సభ్యుడు బబ్బా షరీఫ్ 11 పాయింట్లతో అయన గడిలో మరణించారు. సహచరులు ఆయనను సమీపంలోని వర్తకుగా హాస్పటల్‌కు తీసుకువెళ్లేటప్పటికే ఆయన మరణించారు. పోలీసు అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు. (స్వ. వి)

ఇంజనీరింగ్ పట్టభద్రులకు డ్రయినేజి కంట్రాక్టులు

తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు వివరణ

కాకినాడ, జూన్ 14: కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం అధ్వర్యాన జరిగిన సమావేశంలో ఇంజనీరింగ్ పట్టభద్రులను జిల్లా స్థాయిలో ఉద్యోగాల కాశాలు అన్న అంశంపై చర్చ జరిగింది.

జిల్లా కలెక్టరు శ్రీ ఎన్. మాలకొండయ్య చర్చకు అధ్యక్షత వహించారు. ఇంజనీరింగ్ పట్టభద్రుల నిరుద్యోగ సమస్యలను గట్టెక్కిస్తామని జరుగుతున్నారు. జిల్లాలో మురుగు పారుదల పనులను, విద్యుచ్ఛక్తి రాళ పనులను, లేరు రిజర్వాయరు పనులను కంట్రాక్టులు యివ్వడం ద్వారా యింజనీరింగ్ పట్టభద్రులకు పనిసాటలు కల్పించవచ్చునని కలెక్టరు వివరించారు. కాంట్రాక్టుల నిర్వహించడానికి ఆంధ్ర బ్యాంకు, యూనియన్ బ్యాంకు అర్థిక సహాయం చేయడానికి ముందుకు వస్తున్నాయి. ఇంజనీరింగ్ పట్టభద్రులకు పని చూపిన ఇంజనీర్లు ఆ ఐకాయిలను తిరిగి చెల్లిస్తారన్నారు.

తూర్పుగోదావరి జిల్లాలో మూడు కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన డ్రయినేజి పనులు చేయడం జరిగిందనీ, ఇంజనీరింగ్ పట్టభద్రులకు కాంట్రాక్టులు యిస్తామనీ డ్రయినేజి ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీ పి. నీలాంబరరాజు చెప్పారు. ఈ విషయంలో సహకారం అవసరమని రాయితీలను వారికి కలుగచేస్తున్నట్లు తెలిపారు.

ఏడాదిలో నిరుద్యోగులయిన ఇంజనీరింగ్ పట్టభద్రులు లక్షమందైనా ఉన్నారని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా: ఎం. ఆర్ శర్మ చెప్పారు.

శ్రీ టి. నాగభూషణరావు వందన సమర్పణ చేశారు. (స్వ.వి.)

ఉత్కళ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు జీవనాస్తా

భువనేశ్వర్, జూన్ 14: ఉత్కళ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ సదాశివ మిశ్రా నేడు తన పదవికి రాజీనామా చేశారు. తాను స్వప్రయత్నం పని చేయగల పరిస్థితి లేనందున రాజీనామా చేశానని ఆయన తెలిపారు.

కిడారంగం:

భారత క్రికెట్ జట్టు ప్రాక్టీసు: ఇంగ్లండ్ ప్రయాణం 18కి వాయిదా

బొంబాయి, జూన్ 14: ఇంగ్లండులో పర్యటన నిమిత్తం భారత క్రికెట్ జట్టు వెళ్ళకున్న ప్రయాణం రెండు రోజులు వాయిదా పడింది. ప్రయాణం మొదట్లో జూన్ 16వ సంకల్పంబడివుండగా యిప్పుడది జూన్ 18కి వాయిదా పడింది.

ఆటగాండ్రసౌకర్యాను సంచీలు యింకా తయారు కానందువల్ల ప్రయాణాన్నివాయిదా వేయవలసి వచ్చిందని శ్రీ పి. ఎస్. ఘోష్ నేడు తెలియ జేశారు.

భారత క్రికెట్ జట్టు యిప్పుడు, నవ్వే శుక్రవారం ఉదయం ఎయిర్ ఇండియా విమానంలో లండన్‌కు బయలుదేరి వెడుతుంది.

ప్రాక్టీసు నిమిత్తం మొత్తం 16 మంది ఆటగాండ్రు నిన్న ఉదయం 10 గంటలకే యిక్కడికి వస్తారని ఆశించబడింది. అయితే హైదరాబాదు వారు శనివారం మధ్యాహ్నానికి బెంగుళూరువారు శ్రీనగర్ రాత్రి యిక్కడికి చేరుకున్నారు. బిషన్‌సింగ్ బేడీ రాత్రి ప్రయాణం తరువాత యిక్కడికి రాలేదు. ఇది గూడా నిన్నటి ప్రాక్టీసు రద్దుకు కారణం అయింది.

బేడీ మినహా మిగతా ఆటగాండ్రందరూ మేనేజర్‌కుర్నల్‌సేమూ అధికార పర్యవేక్షణలో యీ ఉదయం మూడు గంటలు 'నెట్స్'గా ప్రాక్టీసు చేశారు.

మదరాస్ XI వోటమి: హైదరాబాద్ ఫుట్‌బాల్

హైదరాబాద్, జూన్ 14: ఇక్కడ జరుగు తున్న నెహ్రూ గోల్డ్ కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్‌లో నిన్న బెంటో, మద్రాస్ XI జట్టును ఒకే ఒక గోలుతో వోడించి సెమీ ఫైనల్‌లో ప్రవేశించింది. ప్రథమార్థంలోనే నిమిషంలో యీగోలు జరిగింది.

దక్షిణ కొరియా సెబర్మా జట్టు

జకర్తా, జూన్ 14: జకర్తాలోని రృకిక్ సాకర్ స్టేడియంలో రాత్రి బ్యూడక్షిణ కొరియాను 1—0గోలుతో వోడించింది.

రెండవ వరుస మ్యాచిలో కంబోడియా లాస్‌లెండును 3—0 గోలులతో వోడించింది.

కావలిలో నేత్ర చికిత్స శిబిరం

హైదరాబాదు, జూన్ 14: హైదరాబాద్ సర్వోదయ సమితి ఆధ్వర్యంలో జూన్ 15 నుండి 28 వరకు నెల్లూరు జిల్లా కావలిలో నేత్ర చికిత్స శిబిరం నిర్వహిస్తున్నారు. ఆర్థిక సహాయం అందించడానికి ఆంధ్ర ప్రదేశ్ సర్వోదయ సంఘం ఈ శిబిరం నిర్వహిస్తోంది. ప్రముఖ నేత్ర వైద్యులు తెలియ చేస్తున్నారు. జూన్ 10, 20, 21 తేదీలలో శస్త్ర చికిత్సలు చేస్తారు.

నెల్లూరుజిల్లా గ్రామీణ ప్రాంతాల వారికి సరిగా నిర్వహించే గ్రామీణ ప్రాంతాల వారు కూడా ఈ శిబిరాలు పాలు పొందుతారు. శస్త్ర చికిత్స చేసిన రోగికి, వారికి సహకారం చేసే వాలంటీరుకు ఉచిత భోజన, వసతి సౌకర్యం యిస్తారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరములు గల నోటిఫికేషన్ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు, హుస్నాబాదు డివిజన్, హుస్నాబాదు పారెస్టుడివిజన్ వద్ద పొందవచ్చును.

షెడ్యూలు

వరుస నెం.	డిపో పేరు ప్రదేశం	అమ్మకం తేది	అమ్మకమవుతున్న గల కలప రకము	పరిమాణం ఘనపు
1	2	3	4	5
1.	గవర్నమెంటు టింబర్ డిపో, హుస్నాబాదు.	21-6-71	బీటి	200 M3
2.	సెంట్రల్ టింబర్ డిపో, మర్రిగూడ.	22-6-71	అన్ని రకముల కలప & గడలు	580 M3 230 నెం.
3.	సెంట్రల్ టింబర్ డిపో, కొలంగేడ.	23-6-71	అన్నిరకముల కలప & గడలు	350 M3 620 నెం.
4.	గవర్నమెంటు సా-మిల్స్, మర్కూక్.	24-6-71	అన్ని రకముల కోత సైజులు జి. ఫ్రేమ్ పోస్టు	250 M3 4 లాట్లు

1. ప్రతి దినం ఉ॥ 10 గంటలకు అమ్మకము ప్రారంభించబడును.
2. వేలములందు పాల్గొనుటకు ముందు కనీసం రు. 500 [అయిదు వందల రూపాయలు మాత్రం] విలువైన బస్తీ డిపాజిటు క్రింద చెల్లించవలెను.
3. పాట పెట్టిన డిపాలో వేలం పూర్తి కాగానే, పాటదారుడు పాట మొత్తపు విలువలో వాల్నట్ కంటు డబ్బును మరియు 25% వంతున పేర్కొన్న టాక్సు కలిపి పూర్తి మొత్తమును పాటదారు చెల్లించవలెను. అట్లు చేయనందుకు పాటదారు తాను కొన్న లాటునాడ తన హక్కులను కోల్పోవును. అట్లుపైన పడకు లాటును మరల పాటదారుని బాధ్యతపై మరల వేలం చేయబడి, అందువలన నష్టం కలిగినయెడల మొదటి పాటదారుడు నష్టమునకు చెల్లించవలసిన పరిహారం నిర్ణయించబడును.
4. లోగడ పాటల మొత్తములు బాకీ పడ్డవారు ఈ పాటలో పాల్గొనకూడదు. బాకీదారుల మిగిలిన లాట్లు కూడా వారి బాధ్యతలపై 8 వ పేరాలో తెలుపబడిన షరతులకు లోబడి వేలం వేయబడును.

రు. ఇతర పరతులన్నియు మామూలుగానే వుండగల

పశ్చిమ బెంగాల్‌లో 43 లక్షలకు మించిన బంగ్లా కాందిశీకులు

బ్రిటిష్ సహాయసంస్థ డైరెక్టర్ వెల్లడి: భారతప్రభుత్వం చేస్తున్న కృషికి ప్రశంస

కలకత్తా, జూన్ 14 : పశ్చిమ బెంగాల్‌లోని సరిహద్దు జిల్లాలలోనికి ప్రవేశించిన కాందిశీకుల సంఖ్య అధికారులు చెబుతున్న 43 లక్షల కంటే 20 శాతం ఎక్కువే ఉండి తీరుతుందని బ్రిటిష్ సహాయ సంస్థ దారిద్ర్యంపై యుద్ధ ప్రకటన సంస్థ (వార్ ఆన్ పావర్టీ) డైరెక్టర్ రెవరెండ్ బ్రూస్ కెంట్ నిన్న ఇక్కడ పి. టి. ఐ. కి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

ప్రభుత్వసమాచారం అంచనాలు వీరిని ఉటంకా ఉన్నాయని ఆయన అన్నారు.

ఆస్సాం డమ్ ప్రాంతంలో 50 వేలకుపైగా ఏర్పాటులోను, శిబిరాల నిర్మాణంలోను సహకరించిన స్వచ్ఛందుల సహకారంతో 14 మంది నర్సులు, పలువురు వైద్యులు, జూన్ 10 నుంచి కార్యరంగంలోకి దిగివేస్తున్నారని, ఇంతవరకు 5 వేలమంది కాందిశీకులకు సూదిమందులు వేసినట్లు ఆయన చెప్పారు.

డమ్ డమ్ విమానాశ్రయంలో సహాయక వస్తువులను తరలించడంలో భారత ప్రభుత్వము, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం భారత రెడ్‌క్రాస్ సంస్థ చేస్తున్న అద్వితీయమైన కృషి తనకు మిక్కిలి సంతృప్తిని కలిగించిందని లండన్ విమానాశ్రయంలో కూడా ఇంత ఉత్సాహముగా కృషి జరగదని ఆయన వ్యాఖ్యానించారు.

రే థాయ్‌లాండ్ ప్రయాణం

సిడ్నీ, జూన్ 14 : భారత విద్యా శాఖ మంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే బెంగాల్ కాందిశీకుల సంక్షోభం గురించి ఇక్కడ మంత్రులతోను, అధికారులతోను మూడు రోజుల పాటు చర్చలు జరిపిన అనంతరం నిన్న థాయ్‌లాండ్‌కు బయలుదేరి వెళ్లారు.

వస్తుత సంక్షోభానికి రాజకీయ పరిష్కార సాధన కోసం ఆస్ట్రేలియా తన వలుకుబడిని వినియోగించాలని తాను ప్రధాని విలియం మక్‌మోహన్‌ను కోరానని ఆయన అన్నారు.

సహాయ వస్తువులతో నాలుగు విమానాలు రాక

కలకత్తా, జూన్ 14 : తూర్పుబెంగాల్ కాందిశీకుల కోసం సహాయ వస్తువులతో కూడిన విమానాలు నిన్న ఇక్కడకు చేరుకొన్నాయి. వీటిలో ఆహారధాన్యాలు, కలరా మందు, దుస్తులు, పిల్లల ఆహారపదార్థాలు, దుప్పట్లలో వివిధ రకాల ఆహారపదార్థాలు, శిబిరాలు, వైద్య సహాయాలు గల 3208 బండిలున్నాయి. బ్రిటిష్ రెడ్‌క్రాస్ సంఘం, దారిద్ర్య నిర్మూలన సంఘం రెండు విమానాలతో సహాయ వస్తువులను పంపాయి. మిగిలిన రెండు విమానాలలో ఒకటి తూర్పు జర్మనీనుంచి, మరొకటి జేనీవా, దచ్చిరెడ్‌క్రాస్ సంస్థల తరపున వచ్చాయి.

ఇదిలా ఉండగా ఎయిర్ ఇండియా విమానం ఒకటి కలరా నిరోధక మందులతోను, జలుబుద్దిలిళ్లలతోను, ఒక బ్రిటిష్ వైద్యుడు నలుగురు నర్సులతోను నిన్న లండన్‌నుంచి భారత్‌కు బయలుదేరింది.

జి. డి. ఆర్. సహాయం

భారత్‌లోని జర్మన్ డెమొక్రటిక్ రిపబ్లిక్ తాత్కాలిక కార్యాలయ—ఇరవలో శ్రీ లూథర్ వెంజెల్ నిన్న కలకత్తాలో ఒక పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ లక్షలాదిమంది కాందిశీకులు భారత్‌నుంచి సురక్షితముగా తిరిగివెళ్లడానికి వీలుగా బంగ్లాదేశ్ సమస్య రాజకీయ పరిష్కారానికి అనుగుణమైన పరిస్థితులను పశ్చిమ పాకిస్తాన్ ప్రభుత్వం సృష్టించవలసి ఉన్నదని అన్నారు.

కాందిశీకుల మటలంగా ఉత్పన్నమైన సమస్యల పరిష్కారానికి జి. డి. ఆర్. తగినంత సహాయాన్ని అందజేయగలదని, కాని దీనివల్ల శాశ్వత పరిష్కారం జరుగబోదని అన్నారు.

కాందిశీకుల తీసుకొనడానికి ఒరిస్సా తిరస్కృతి

భువనేశ్వర్, జూన్ 14 : ప్రస్తుత పరిస్థితులలో మయూర్‌భంజ్ జిల్లాకు పరిస్థితులలో మయూర్‌భంజ్ జిల్లాకు తూర్పు పాక్ కాందిశీకులను తరలించడం వల్ల అక్కడ ఉన్న పరిస్థితి మరింత విషమ రూపం ధరించి చివరకు అల్లర్లకు దారి తీసే ప్రమాదం ఉన్నదని ఒరిస్సా ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి తెలియజేసింది. తూర్పుబెంగాలు కాందిశీకులకు మయూర్‌భంజ్ జిల్లాలో ఆవాస సౌకర్యాలను కలుగజేయడంలో తన అశక్తతను తెలియజేస్తూ ఈ జిల్లా పశ్చిమబెంగాల్, బీహార్‌ల సరిహద్దులో ఉన్నదని, నక్సలైట్‌ల సమస్య తీవ్రంగా ఉన్నదని రాష్ట్రప్రభుత్వం పేర్కొన్నది.

ఆయుధాలకోసం లేదు : నుజుంవార్ వివరణ

బొంబాయి, జూన్ 14 : తమ ప్రతినిధి వర్గం భారత దేశానికి ఆయుధాల కోసం రాలేదని, బంగ్లాదేశ్‌ను గుర్తించవలసినదిగా గట్టిగా కోరడానికి వచ్చినదని బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ పటేమలందార్ నిన్న ఇక్కడ అన్నారు.

బంగ్లాదేశ్‌లో హిందూవులు, ముస్లిములు సోదరుల్లా నివసిస్తున్నారని, తాను అవామీలీగ్ నాయకుడుగా ఉండడమే ఇందుకు నిదర్శనమని ఆయన చెప్పారు.

భీమవరం, జూన్ 14 : కంజక్టివిటిస్ అనే కండ్ల వ్యాధి యిక్కడ 10 రోజుల నుండి వ్యాపిస్తున్నది. ఈ వ్యాధి పాకినవారు కొందరు ప్రభుత్వ డాక్టర్ల వద్ద, మరికొందరు ప్రభుత్వ ఆసుపత్రులలో అవుటు పేషంటులుగాను చికిత్స పొందుతున్నారు. ఈ వ్యాధి వల్ల కొంత బాధ తప్ప దృష్టికి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తున్నది.

అస్సాంలోని కరీంగంజ్ సరిహద్దువద్ద సుర్మానదిదాటి భారత భూభాగంలో ప్రవేశించిన బంగ్లాదేశపు కాందిశీకులు : ఒక హిందూకుటుంబం, ఒక ముస్లిం కుటుంబం.

సహాయం పంపిణీపై పాకిస్తాన్ మోసపు ప్రచారానికి సన్నాహాలు

పాక్ ప్రభుత్వం, సమితి ఏర్పాట్లవల్ల కాందిశీకులకు సహాయం అందగలదని కెనడాకు సంతృప్తి

ఐక్యరాజ్యసమితి, జూన్ 14· తూర్పు బెంగాల్‌లో సహాయ చర్యల అమలు కోసం అందుతున్న అంతర్జాతీయ సహాయం, అది ఎవరికైతే ఉద్దేశించబడిందో ఆ ప్రజానీకానికే లభించగలదంటూ ప్రపంచ ప్రజానీకాన్ని, ఏదావ్యదేశాలను కళ్ళు కప్పడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం వత్తిడితలను యివ్వడం ప్రారంభించినట్లు కన్పిస్తోంది.

సమితి అంతర్ సంస్థ వ్యవహారాల సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ ఫ్రెడ్ట్ట్‌ని మొన్న సమితి పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో పరిస్థితిని వివరించినప్పటికీ కెనడా విదేశాంగ మంత్రి శ్రీ మిచెల్‌షార్ప్ నిన్న సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌ను, శ్రీ కిట్టానిని కలుసుకున్నారు. బహుశా యీ సమావేశంలో కూడా శ్రీ కిట్టానీ పత్రికా గోష్ఠిలో పేర్కొన్న సంగతులే చెప్పబడి వుంటాయని అనుకుంటున్నారు.

సమావేశం ముగియగానే శ్రీ షార్ప్ విలేకరులతో మాట్లాడుతూ పాకిస్తాన్ ప్రభుత్వం, ఐక్య రాజ్యసమితి చేసిన ఏర్పాట్లవల్ల సహాయం తూర్పుబంగాల్ కాందిశీకులకు అందగలదన్న నమ్మకం తమకు కల్గిందన్నారు.

సహాయం పంపిణీలో సమితి పాత్ర పరిమితం జరుగదని, అయితే సహాయ చర్యలను సమితి గాని తాము బలపరుస్తున్న ఒక సంక్షేమ నిధి లేదా ఇతర అంతర్జాతీయ సంస్థలుగాని పర్యవేక్షించినట్లయితే తమకు సంతృప్తిగా వుంటుందని ఆయన అన్నారు.

అయితే ఈ సంగతి గురించి సమితిగాని శ్రీ కిట్టానీగాని ఖచ్చితమయిన హామీనా, యివ్వలేక పోతున్నారు.

ఇలాంటి పర్యవేక్షణ జరుపడానికి తమకు తగిన యంత్రాంగం లేదని ఒక సంక్షేమనిధి ప్రపంచ ఆహార కార్యక్రమం అధికారులు చెబుతున్నారు.

70–71 లో పంచదార ఉత్పత్తి

న్యూఢిల్లీ, జూన్ 14: 1970—71 లో (70 అక్టోబరు 1 నుంచి, 71 సెప్టెంబరు 30 వరకు) దేశంలో పంచదార ఉత్పత్తి, సుమారుగా 38 లక్షల టన్నులు వుంటుందని భావించబడుతున్నది.

రాజ్యసభలో మొన్న వ్యవసాయ శాఖసహాయ మంత్రి ప్రొఫెసర్ సెరీసింగ్, శ్రీ ఎమ్. కె. మెహతాకు లిఖిత పూర్వకమైన సమాధానంలో యీ విషయం తెలియచేశారు.

1970—71 లో కంట్రోలు రద్దుకు ముందు ఫ్యాక్టరీల అమ్మకానికి విడుదల చేసిన పంచదార సగటున నెలకు, 3.78 లక్షల టన్నుల కాగా, కంట్రోలు తొలగింపు అనంతరం, మేనెలలో 4.5 లక్షల టన్నులకు పెరిగిందని మంత్రి వివరించారు.

ఆకాశవాణి

తెలుగులో వార్త ఉ. 7.00 .1.05 సా. 7.00, ఆంగ్లంలో వార్త : ఉ. 6.15, 8.15 మ. 1.30. సా. 6.00 రా. 9.00, 10.30.

బుధవారం, జూన్ 16

హైదరాబాద్ ఎ

405.4 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 సి. ఎస్. రామలింగం : సితార్ 7.45 చిత్ర సీమ 8.30 క్లారినెట్.

మ. 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం

సా. 5.30 విజయవాడ వరె 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.30 చిత్రసీమ 7.45 మమత— వాటిక 8.15 జానపద గేయాలు 8.30 క్లారినెట్ 9.15 చిత్రసీమ 10.00 సి. ఎస్. రామలింగం : సితార్ 10.35 జనగణమన

కడప 333.3 మీటర్లు
విశాఖపట్నం 322.6 మీటర్లు
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

హైదరాబాద్ బి

217.4 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీతం 6.45 ఎస్. ఎ. మహమ్మద్ 7.15 యువవాణి

మ. 2.00 ఫిల్మ్‌గానే 2.20 సుగం సంగీత్ 2.30 శాస్త్రీయ సంగీత్.

రా. 5.30 యువవాణి 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 సుందరవల్లి సూర్యనారాయణమూర్తి క్లారినెట్ 8.30 హైదరాబాద్ వరె.

మ. 11.45 చిత్రతరంగిణి 12.00 డి. వి. పలూస్కర్ 12.30 కార్మికుల కార్యక్రమము— ప్రసంగం—డి.ఎం.కె. గాంధి 1.00 మహిళా సమాజం 1.40 పసిడి గంటలు 2.01 క్లారినెట్.

విశాఖపట్నం 322.6 మీటర్లు
ఉ. 6.00 నుండి 9.30 వరకు
మ. 11.45 నుండి 2.30 వరకు

సా. 5.30 బంధ్యాల సత్యనారాయణ మూర్తి : గాత్రం 5.55 స్థానిక ప్రముఖులు 6.15 లలిత సంగీతం 6.25 వ్యవసాయ దారులకు 6.30 జానపద గేయాలు 6.45 తెలుగుబాలు 7.15 గంటసీమలు 7.45 వాయిస్ 8.15 యువభారతి 9.15 ప్రసంగం 10.00 బంధ్యాల సత్యనారాయణ మూర్తి : గాత్రం 10.35 జనగణమన.

మద్రాసు—ఎ

416.7 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 7.00 సంగీతాభ్యాసం 7.30 పి. ఎస్. నారాయణస్వామి గాత్రం 8.45 చిత్రగానం 9.15 మిల్లెట్.

మ. 12.00 పతొలిక్ 12.35 గాత్రం 1.30 చిత్రగానం 1.40 వాద్య గోష్ఠి 2.10 వీణ 2.30 గాత్రం 3.00 పతొలిక్.

సా. 5.00 గాత్రం 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 వాద్య సంగీతం 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.00 నాటిక 9.45 సంగీత మంజరి 10.00 విరుంబిశెట్టనై 11.00 జనగణమన.

ఉద్యోగావకాశాల పరిశీలనకు నిపుణులతో సలహా సంఘం

న్యూఢిల్లీ, జూన్ 14 : దేశంలో ఉద్యోగావకాశాలను గురించి పరిశీలించడానికి ప్రణాళికా సంఘం ఇటీవల ఆర్థిక నిపుణులతో ఒక సలహా సంఘాన్ని నియమించినట్లు మొన్న రాజ్యసభలో ప్రకటించారు.

ఈ సలహా సంఘంలో సభ్యులు ఎం. ఎల్. దంతావాలా (బొంబాయి) వి. ఎం. దండేకర్ (పూనా) ఎస్. చక్రవర్తి (ఢిల్లీ) గౌతమ్‌మాథుర్ (ఆంధ్రప్రదేశ్) టి. ఎన్. శ్రీనివాసన్ (న్యూఢిల్లీ)లు సభ్యులుగా ఉంటారు.

అధికార సంస్థల కార్యక్రమాలకు అనుబంధంగా విద్యాసంస్థలలో పరిశీలన జరపటం ద్వారా ఉద్యోగ, నిరుద్యోగావకాశాలపై పథకం తయారుచేయటానికి ఈ సంఘం సహాయపడుతుంది.

వివిధ రంగాలలో అభివృద్ధికి, ఉద్యోగావకాశాలు ప్రధానంగా గల కార్యక్రమాల విషయమై ఈ సంఘం సలహాలు ఇస్తుంది.

కరువు ప్రాంతాలలో చిన్న రైతులు, మధ్యతరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల విషయమై అనుసరించదగిన ప్రత్యేక కార్యక్రమాలపై ఈ సంఘం సలహా ఇస్తుంది.

శిలువ నుంచి రక్తస్రావం

జెరూసలెం, జూన్ 14 : సిసిలీలోని సైరాక్యూస్‌లో ఒక ఇంటిలోని శిలువ (క్రైస్తవ బొమ్మవున్న శిలువ) నుంచి మానవ దేహం నుంచి ప్రవహించే రక్తం కారుతున్నది అని జెరూసలం యూనివర్సిటీ ప్రభుత్వ లేబరేటరీ మొన్న తెలియచేసింది.

ఆ రక్తం పరీక్ష చేయగా అది గ్రూప్ బి మానవ రక్తంగా నిర్ధారణ అయింది. ఆ ఇంట్లో నివసించే వారెవ్వరికీ గ్రూప్ బి రక్తం లేదు.

ఈ శిలువ చౌక రకం పాలిస్టర్‌తో తయారు చేయబడ్డది. సైప్రసీ పిజ్జా అనే కార్మికుని భార్య మేరియా పిజ్జా (37) ఈ శిలువను కొన్నది. సైప్రసీ పిజ్జా, "రాజకీయాలలో మేము వామపక్షవాదిని, మేము అద్భుతాలు జరుగుతాయని నమ్మేటటువంటి వాడము కాదు. కాని ఈ శిలువనుంచి నెత్తురు కారుతూ ఉండటం వింతగా గోచరిస్తున్నది" అని లోగడ పేర్కొన్నారట.

నెత్తురును మొదట మేరియా పిజ్జా నవంబరు 29న చూసిందట. దాన్ని అప్పుడు తుడిచివేసింది. ఆ తరువాత అనేకసార్లు నెత్తురు కారటం ఆమె కనుగొనినది. ఆ శిలువను ఒక దానిలో తాళం వేసి భద్రపరచిందట. తాళంచెవిని సైరాక్యూస్‌లోని కాథలిక్ డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డగ్గర జాగ్రత్తగా ఉంచుకొన్నాడు. నెత్తురు కొద్దిగా పరీక్ష నిమిత్తం జెరూసలెం పంపారు.

ఈ శిలువను లోగడ "మెడోనా" (మేరీ కన్య) విగ్రహాన్ని తయారు చేసిన కంపెనీయే తయారుచేసింది. ఆ మేడోనా విగ్రహం సైరాక్యూస్‌లో అందజేయబడినప్పుడు అరిచేవని అక్కడి ప్రజలు చెప్పారు.

పోస్టు ద్వారా అందిన డబ్బు పలు మొత్తాలను పేజీ కుటుంబం తిరిగి ఇచ్చివేసింది.

ఎంజిన్ తాగి ఇద్దరు విద్యార్థినుల మృతి

భద్రాచలంలో దుర్ఘటన

భద్రాచలం, జూన్ 14: ఇక్కడి బాలికోన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినులు నేడు ఎంజిన్ తాగి మరణించారు.

వీరిని గ్రహించడానికి చేసిన అన్ని ప్రయత్నాలు విఫలమైనవి. ఈ ఇద్దరు బాలికల ఎనిమిదవ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణులు కాలేదని, అందుచేత ఆత్మహత్య చేసుకున్నారేమో అక్కడి వారు అనుమానిస్తున్నారు.

కరూలు, జూన్ 13: ఇక్కడ పేదవర్గాలలో వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. లోపలకు దాదాపు 50 వివాహాలు జరుగుతున్నాయి. పురోహితులు, బ్యాండు మేళ లభ్యం కావడం పాలు అయిబ్బందిగా ఉంది. ఈ ఇబ్బందుల కారణంగా ముహూర్తాలు వివాహాలు జరుగడం కష్టంగా ఉంది తెలుస్తున్నాడి. (స్వ. వి.









Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor : S. Sambha Prasad. Phone : Vijayawada 5667 & 5226